# ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా



2 లో..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం 16, మార్చి 2024




# బ్రాకెట్ బుచ్చయ్య

## కేరాఫ్ 14 నెంబర్ బస్తీ

- గంజిబాబు కి లెఫ్ట్
- 2 టౌన్ పరిధిలో మట్కా దందా
- ప్రతి రోజు రూ. 20 నుండి రూ .30 వేల ఆట









**చుంచుపల్లి/లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )** -భద్రాద్రి కొత్తగూడెం నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి ,చుంచుపల్లి ,కొత్తగూడెం పట్టణ పరిధిలోని ఏరియాల్లో గంజిబాబు అధ్యక్షతన దినసరి కూలీలే టార్గెట్ గా మట్కా దందా మూడుపువ్వులు ఆరుకాయలుగా నడుస్తుందనటంలో ఆశ్చర్యమేమీ లేదంటున్నారు మేధావులు .గంజిబాబు ఎవరా అని ఆలోచిస్తున్నారా అతనే పేరు మోసినా గంజాయి స్మగ్లర్ .పదిహేను సవంత్సరాల క్రితం కాలేజ్ కుర్రోల్లె టార్గెట్ చేసుకుని గంజాయి అమ్ముతుండేవాడని గంజిబాబు గతం తెలిసిన వారు ఇచ్చిన సమాచారం .తల్లి తండ్రులు పేరు పెడితే దేవుడు పేరో లేక వారసత్వంలో ఉండే తాతల పేరో లేక పుట్టిన నక్షత్రం ప్రకారం పెడతారు .కానీ కొత్తగూడెంలో ఇతనికి గంజాయి తాగేవారు ,అమ్మేవారు దందా చేసేవారు పెట్టిన పేరు గంజాయికి డాన్ గంజిబాబు .

2 లో..

# పకడ్బందీగా పది పరీక్షలు

కలెక్టర్ ప్రియాంక అలా



2 లో..

# వస్తువు కొనుగోలుకు రసీదు తప్పనిసరి

-జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి



2 లో..

# మాకు న్యాయం చేయండి

- దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- బాధితురాలు యర్రపాటి దుర్గ



2 లో..

# వ్యాధి నివారణ టీకాలనుసద్వినియోగం చేసుకోవాలి





టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – జాతీయ పశు రోగ నివారణ కార్యక్రమంలో భాగంగా పశువులకు గాలి కుంటువ్యాధి సోకకుండా వైద్య అధికారులు చేపట్టిన వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లెందు నియోజకవర్గం శాసనసభ్యులు కోరం కనకయ్య తెలిపారు. శుక్రవారం కోయగూడెం గ్రామంలో పశు వైద్య, పశుసంవర్ధనశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యాధి నివారణ టీకాలను ప్రారంభించి మాట్లాడారు. ఈనెల 15తారీకు నుంచి ఏప్రిల్ 14 వరకు పశు వులకు గాలికుంటు టీకాలు వేస్తారని తెలిపారు. మండలం లోని పాడి రైతులు వ్యాధి సోకకుండా పశువులకు ముందు గానే టీకాలను వేయించుకోవాల్సింది గా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువర్ధక పశుసంవర్ధక శాఖ అధికారి బి పురంధర్, మండల పశు వైద్యాధికారి వి. సంతోష్, రాజేష్ ఖన్నా, పార్వతి, వెటర్నరీ సిబ్బంది వి. సాధికా, వెంకటేశ్వర్లు, జయమ్మ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోను -బాధితునికి అప్పగించిన ఎస్.ఐ



**టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)–** మండల పరిధిలోని సులానగర్ గ్రామానికి చెందిన వ్యక్తి పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితునికి టేకులపల్లి ఎస్.ఐ .సైదా రాహుఫ్ శుక్రవారం అందజేశారు. టేకులపల్లి ఎస్.ఐ. కథనం ప్రకారం సులానగర్ గ్రామానికి చెందిన గుగులోత్ మోతిలాల్ తన స్వగ్రామం నుండి ఇల్లందువైపు వెళుతుండగా మార్గమధ్యలో తన మొబైల్ ఫోన్ పోయిందని ఫిర్యాదు చేశారన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు సిఈఐఆర్ పోర్టల్లో వివరాలను నమోదు చేసి ఫోను గుర్తించి నట్లుతెలిపారు. సెల్ ఫోన్ తిరిగిరాబట్టి బాధితునికి అందజేశామన్నారు. ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఈ అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్, అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలని, అంతేగాని అటువంటి వస్తువులను తమ దగ్గర ఉంచుకోవడం నేరం అని అన్నారు. ఫోను ఎవరిది పోయిన ఎలాంటి పైరవీలు లేకుండా స్వయంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని మండల ప్రజలకు తెలిపారు. తమ వంతు సహకరిస్తామన్నారు.

# టేకులపల్లి మండలంలో రాగితీగ అపహరణ

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని తూర్పుగూడెం, కొత్తతండా గ్రామాలలోని వ్యవసాయ భూమిలో ఉన్న 25 కెపాసిటీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లో రాగితీగ చోరికి గురైన సంఘటన గురువారం రాత్రి జరిగింది. విద్యుత్ శాఖ అధికారుల వివరాల ప్రకారం. ట్రాన్స్ఫార్మర్కు విద్యుత్ సరఫరా నిలిపివేసి అనంతరం ఆ ట్రాన్స్ఫార్మర్లో రాగితీగను గుర్తుతెలియని దుండగులు చోరీ చేశారని తెలిపారు. చోరీ విషయం రైతులు విద్యుత్శాఖ అది కారులకు రైతులు ఫిర్యాదు చేశారన్నారు. ఆ గ్రామాలకు సంబంధించిన బొమ్మనపల్లి సబ్ స్టేషన్ విద్యుత్ శాఖ అధికారి పిండిపోలు బుజ్జి కన్నయ్య పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ల నుండి దొంగిలించిన రాగితీగ విలువ రూ 6,600ఉంటుందని తెలిపారు.



# శ్రీ గోవిందరాజు జాతర గోడప్రతుల ఆవిష్కరణ

గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని శెట్టిపల్లి లో శుక్రవారం సనప వంశీయుల ఆరాధ్య దైవమైన శ్రీ గోవిందరాజు జాతర గోడ ప్రతులను జాతర కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. సనప వంశీయుల ఆధ్వర్యంలో శెట్టిపల్లి గ్రామంలో ఈ నెల 20,21,22 తేదీలలో శ్రీ గోవిందరాజు జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి వనదేవతల ఆశీర్వాదం పొందాలని కోరారు. ఈ సందర్భంగా జాతర కమిటీ సభ్యులు సనప కోటేశ్వర రావు, సనప సుగుణరావు మాట్లాడుతూ ఈనెల 20 న బుదవారం ఉదయం 8 గంటలకు దేవాలయ శుద్ధి ,మంగళ వాయిద్యాలతో తోరణ భందన కార్యక్రమం ఉంటుందని, 21 న గురువారం ఒక్క పొద్దులో దేవుని గద్దెల పైకి తీసుక వచ్చుట,ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని, 22 శుక్రవారం భక్తులు మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. ఈ జాతరకు వివిధ ప్రాంతాలనుండి సనప వంశం వారు, వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ గోవిందరాజు దేవుని ఆశిషులు పొందాలని అన్నారు. ఈ జాతర సందర్భంగా యువతకు వాలీ బాల్ పోటీలు నిర్వహించటం జరుగుతుందని మొదటి బహుమతి రూ 10116, ద్వితీయ బహుమతి రూ 5116 ఇవ్వటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తలపతి సనప రాంబాబు, సనప స్వామి, సనప రాంచందర్, సనప శ్రీను, సనప జగ్గారావు, సనప కృష్ణ, సనప సుధాకర్, సనప నాగేశ్వర రావు వడ్డే కల్తీ సర్వయ్య, శెట్టిపల్లి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# శివాలయం హుండీ లెక్కింపు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని శైవ పుణ్యక్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో శు క్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజనల్ ఇన్స్పెక్టర్ బెల్ సింగ్, ఆలయ మేనేజర్ పివి రమణ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మేనేజర్ మాట్లాడుతూ మహాశివరాత్రి జాతర పురస్కరించుకొని ఆలయానికి మొత్తం రూ 8లక్షల 19వేల 241ల ఆదాయం వచ్చాయని తెలిపారు. హుండీ ద్వారా రూ 3లక్షల49 వేల 884, వేలం పాటలు 1 లక్ష 20 వేలు, షాపులు 1 లక్ష, 38 వేల,200, కళ్యాణ కట్నాలు 11 వేల 951రూ, కేశఖండన, అర్జిత సేవలు 49వేల576 రూ, దర్శనం టికెట్లు 1లక్ష 58వేల 630లతో ఆదాయం చేకూరిందని, గత సంవత్సరం కంటే 2 వేల 980 రూ ఆదాయం పెరిగిందన్నారు. మహాశివరాత్రి జాతర విజయవంతం అవ్వటానికి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఉత్సవ కమిటీ, మండల అధికారులు, పోలీసు శాఖ , ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ఆలయ మాజీ చైర్మన్ వనమా గాంధీ, గ్రామ పెద్దలు పర్సా వెంకటేశ్వరావు, ఉత్సవ కమిటీ, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహా లక్ష్మి పథకంలోని గ్యాస్ పంపిణీని సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలి

## – డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –తెలంగాణా లోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకంలోని రూ 500లకు గ్యాస్ పంపిణీ ప్రజలకు సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో చేపట్టిన 200 యూనిట్ ల లోపు ఉచిత విద్యుత్ పథకం, రూ 500 రూ"లకు గ్యాస్ పంపిణీ దరఖాస్తు ఆన్ లైన్ ప్రక్రియలో గ్యాస్ పంపిణీ ప్రక్రియకు సాంకేతిక లోపం తలెత్తడంతో లబ్దిదారులు కొత్వాలతో ఫోన్ లో మాట్లాడగా ఆయన వెంటనే దరఖాస్తు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ ఏ. స్వామి తో పాటు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తలెత్తిన సాంకేతిక సమస్యను నివారించాలని కోరారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాకరంగా చేపట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందిచడమే కాంగ్రెస్ లక్ష్యం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఏ. స్వామి, డి. ఇ. మురళి, మేనేజర్ తంబళ్ల ప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎల్ డి ఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు బట్టు మురళి, ఎస్ కే. చాంద్ పాషా, కాపా శ్రీను, సూర్య కిరణ్, చెరుకుపల్లి భరత్, బట్టు వీరు, బట్టు ప్రవీణ్, పెటేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మెయిన్ రోడ్ హై స్కూల్ లో ఘనంగా ఫేర్వెల్ డే



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు పట్టణంలోని మెయిన్ రోడ్డు హైస్కూల్లోశుక్రవారం ఘనంగా ఫేర్వెల్ డే పార్టీ జరిగింది. 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఎంతో ఘనంగా సెండ్ ఆఫ్ ఇచ్చారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ టెన్త్ క్లాస్ లో తమకు జరిగిన అనుభవాన్ని ఇబ్బందులను 9వ తరగతి విద్యార్థులకు వివరించారు. టెన్త్ క్లాస్ లోకి వచ్చిన విద్యార్థులు మొదట నుండి ప్రతి సబ్జెక్టు విషయంలో సిలబస్ ను తెలుసుకొని ప్రణాళిక బద్ధంగా చదువుతేనే మంచి మార్కులు వస్తాయని,జటిల మైన సబ్జెక్టు విషయంలో ఆ సబ్జెక్టు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని, తమ సందేహాలను నివృత్తి చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మెయిన్ రోడ్డు పాఠశాల హెచ్ఎం టీవీ అన్న స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోఈ పాఠశాల నుండి నలుగురు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు స్టెల్లా జ్ఞానవతి పిడి కొత్తగూడెం బాబు క్యాంపుకు బదిలీ కాగా, రామకృష్ణ, శ్రీనివాస రావు, అరుణ కుమారి లు స్థానిక జేబీఎస్ హై స్కూల్ కు బదిలీ అయ్యారు. వారిని ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. తదనంతరం బీసీ సోషల్ వెల్ఫేర్లో పనిచేస్తున్న సదానందం మెయిన్ రోడ్ హై స్కూల్ నుండి పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు కంపాస్ బాక్స్ లు అందించారు. మెయిన్ రోడ్ హైస్కూల్లో పని చేసే ఉపాధ్యాయురాలు కమల పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందించారు.

# అఖిలపక్ష నాయకుల పై నిందారోపణలు చేయడం సరికాదు




గుండాల, సూర్య (మేజర్న్యూస్) – అఖిలపక్ష నాయకుల పై సిపిఐ (ఎంఎల్) ప్రజాపంద మాస్ లైన్ పార్టీవారు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండించాలని అఖిలపక్ష నాయకులు గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు, ఈసం పాపారావు, ఎస్ కే ఖదీర్,వాగబోయిన రమేష్, ఇల్లందుల అప్పారావు,వాగబోయిన చంద్రయ్య, గోవింద నరసింహారావు కోరారు. శుక్రవారం గుండాల గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గుండాల మండల కేంద్రానికి చెందిన రెండు కుటుంబాల మధ్య ఇల్లు అమ్మకం కొనుగోలు పై పంచాయతీ అఖిలపక్ష నాయకుల దృష్టికి ఈనెల ఆరో తేదీన తీసుకువచ్చారని అన్నారు. ఈ పంచాయతీ పరిష్కారానికి అఖిలపక్షం కొంతమందిని నిర్ధారణకు పంపించి ఈనెల 12వ తేదీన పంచాయతీ పరిష్కారానికి తేదీ నిర్ణయించిందని, ఈ 12 వ తారీకు జరిగే పంచాయతీకి ఇరుపక్షాల వారు వస్తామని చెప్పారని, కానీ ఈ పంచాయితీ కి ఒక పక్షం వారు రాలేరని, గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి తమ సమస్యను అఖిలపక్ష పెద్దమనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని కోరినప్పటికీ రాని ఎడల, మరొకసారి అఖిలపక్ష నాయకులే వాళ్ల ఇంటి దగ్గరకు వెళ్లి సమస్యను తెలుసుకున్నారని అన్నారు. ఆ ఇంటి యజమాని మేము ఇంటిని అమ్మింది నిజమే కానీ ఇప్పుడున్న మార్కెట్ విలువ ప్రకారం నాకు అన్యాయం జరిగిందని పెద్దమనుషులు మరోసారి పరిశీలన చేయాలని కోరారు. ఈ సమస్య ఇలా ఉంటే అఖిలపక్ష నాయకులను ఆక్రమణ దారులుగా చిత్రీకరించడం సరైనది కాదని, ఈ ప్రాంత వ్యాపారస్తులతో రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర, వడ్డీ రేట్లు అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో పరిష్కరించుకున్నామని, ఈ ప్రాంతంలో ఆదివాసిలు ,ఇతర పేదల అనేక సమస్యలను అఖిలపక్షం ఆధ్వర్యంలో పరిష్కరించుకోవడం జరుగుతుందని,ఇలా ప్రశాంతంగా ఉన్న ఈ ప్రాంతాన్ని కొందరు స్వార్థపర శక్తులు విచ్ఛిన్నం చేయటానికి ప్రయత్నిస్తున్నారని,ఈ కుట్రలను, కుతంత్రాలను ప్రజాస్వామ్యవాదులు, రాజకీయ నాయకులు, మేధావులు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఈ సమావేశంలో న్యూ డెమోక్రసీ నాయకులు ఈసం కృష్ణ, పెండేకట్ల పెంటన్న, వై వెంకన్న,అరేం నరేష్, పర్శక రవి, మానాల ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు ఊకే బుచ్చయ్య, వాంకుడోత్ రమేష్ పాల్గొన్నారు.

# ఈనెల 17న పార్లమెంటరీ ఎన్నికల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి రావాలి- దొడ్డ డానియల్

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – ఈనెల 17న మండలంలోని భోజ్యాయిగూడెం సమ్మక్క గద్దెల ముందు గల ఎస్ఎస్ ఫంక్షన్ హాల్లో పార్లమెంటరీ ఎన్నికల సన్నాహాక సమావేశం ఏర్పాటు చేయబడిందని ఇల్లెందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డానియల్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాచలం మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోదాం వీరయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కోరిక బలరాం నాయక్ లు వస్తున్నారని తెలిపారు. బూత్ కమిటీ నాయకులు, ఐఎన్టీయూసీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఐఎన్టియుసి నాయకులు, భూత్ ఎజంట్లు, ఇతర అనుబంధ సంఘాల నాయకులు, ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా డానియల్ కోరారు.



## పట్టుదలతో చదివితే నే విజయం





టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – పట్టుదలతో చదివితేనే ప పరీక్షల్లో విజయం సాధించవచ్చని జడ్పీహెచ్ఎస్ సులానగర్ హెచ్ఎం దేవదాస్ అన్నారు. శుక్రవారం హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈనెల 18 నుండి జరగబోయే పదవ తరగతి విద్యార్థులకు ఉపయోగపడే సామాగ్రిని పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమక్షంలో అందజేసినట్లు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు చక్కగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు రంగారావు, చందర్ సింగ్, లాలు, ధనలక్ష్మి, స్వరూప, శేఖర్, బాబురావు, శైలజ, మోహనరావు, సురేష్, సీతమ్మ, శ్రీదేవి, సత్యనారాయణ, రవీందర్, దస్రు తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలి

### –సీడీపీవో ప్రమీల

బూర్గంపహాడ్, సూర్య( మేజర్ న్యూస్)– గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీవో ప్రమీల అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసోత్సవాల్లో భాగంగా పోషణపక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులనుద్దేశించి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందించే పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని, అప్పుడే గర్భిణులకు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల గర్భిణులు, తల్లులు రక్తహీనత లేకుండా ఉండాలని, ఆకుకూరలు కూడా ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ సూపర్వైజర్ టీచర్లు, తల్లులు, గర్భిణులతో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సక్కుబాయి, అంగన్వాడీ టీచర్ రేవతి, కోయగూడెం, తాళ్లగొమ్మూరు ప్రత్యేకాధికారి సలోమి, కార్యదర్శి మురళి, సఖి టీం రూప, గర్భిణులు, తల్లులు, చిన్నారులు, అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.



## నేడే ఖమ్మం జిల్లా మాల దాసరి సంఘం నూతన కమిటీ ఎన్నిక



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ (15) :** పట్టణంలో మాల దాసరి సంఘం జాయింట్ సెక్రటరీ చింతలపూడి కృష్ణ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలోని ఉన్నటువంటి ,మాల దాసరి కుటుంబ సభ్యులు అందరూ ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు వైరాలోని మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్నటు వంటి ప్రాంగణంలో జిల్లా దాసుల మిత్రులందరికీ అత్యవసర సమావేశం , అందులో భాగంగా,నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని కృష్ణ తన నివాసంలో తెలిపారు. ఇట్టి మాల దాసుల్ల సభకు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.ఇట్టి మన సభకు ముఖ్య అతిథిగా మాజీ జిల్లా కమిటీ అధ్యక్షులు గుజ్జు సుధాకర్ ,వారితో పాటు మల్లు పట్టయ్య , హాజరు అవుతారని కృష్ణ తెలిపారు. కమిటీ ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొని నూతన కమిటీ ఎన్నికను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అధ్యక్షులు పదవికి ఎవరైనా ఆసక్తి గల వారు ఉంటే ముందుగానే పూర్వ కమిటీకి తెలియ పరచగలరని ఆయన అన్నారు.

## కమ్మ కార్పొరేషన్ ఏర్పాటుపై సర్వత్ర హర్షం

*తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు అభినందనలు తెలియజేసిన కమ్మ సంఘం నాయకులు*



**మధిర :సూర్య (మేజర్ న్యూస్) :** కమ్మ కార్పొరేషన్ ఏర్పాటుపై సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు రుణపడి ఉంటామని కమ్మ సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమ్మ సంఘం నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాదులు మాట్లాడుతూ కమ్మ కార్పొరేషన్ ప్రకటించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.కమ్మ సామాజిక వర్గంలో పేద మధ్యతరగతి వారు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్పొరేషన్ వలన కమ్మ కులానికి చెందిన వెనకబడిన విద్యార్థులకు, యువకులకు, మహిళలకు పెద్ద ఎత్తున లాభం చేకూరనున్నట్లు వారు తెలిపారు. వారందరికీ ప్రభుత్వం నుండి రావలసిన సంక్షేమ పథకాలు అందుతాయి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కమ్మ సంఘానికి చెందిన పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలం య్యం బంజర గ్రామంలో ఎన్ఎస్పి కాలువ వద్ద కొలువైయున్న శ్రీ దుర్గా మల్లేశ్వరి దేవాలయ 18వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని పెనుబల్లి మండల తహసిల్దార్ గంటా ప్రతాప్, వియ్యం బంజర్ ఏఎస్ఐ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు మాలోతు జగన్, మిట్టపల్లి నరేందర్ లు అన్నదాన కార్యక్రమానికి నగదుని విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సుధీర్, ఆర్ఐ భాస్కర్, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, కానిస్టేబుల్ బి.వెంకటేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు మేకతోటి కాంతయ్య, ఆలయ చైర్మన్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు వరం డిజిటల్ లైబ్రరీ



*డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ జగ్జీవన్ కుమార్*



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** మార్చి 15 ఖమ్మం నగరం ఖమ్మం జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ జగ్జీవన్ కుమార్ చేతుల మీదుగా డిజిటల్ లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ లైబ్రరీ అనేది న్యాయవాదులకు వరం లాంటిదని కోర్టులో డిజిటల్ లైబ్రరీ ఉండడం వల్ల న్యాయవాదులు ఇంటర్నెట్ సాయంతో జడ్జిమెంట్లు సైటేషన్స్ పలు ఇతర ఆన్లైన్ అవసరాలకు న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేసినందుకు గాను బార్ అసోసియేషన్ అధ్యక్షులు దిరిశాల కృష్ణారావు, గ్రంథాలయ కార్యదర్శి గాజుల అమర్ నాథ్, బార్ కార్యవర్గాన్ని జిల్లా న్యాయమూర్తి ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి బసవయ్య , ఉపాధ్యాక్షులు మాదిరాజు లక్ష్మీ నారాయణ , కోశాధికారి ఎం.జె.ప్రవీణ్ , జాయింట్ సెక్రటరీ విజయ రాఘవ, మహిళా ప్రతినిధి కె.వి వి.లక్ష్మీ, బార్ కార్యవర్గ సభ్యులు సింగం జనార్దన్, ఇందిర, అరుణ, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు

# బీజేపి లాభార్థి సంపర్క్ అభియాన్ వర్క్ షాప్





*దిశా నిర్దేశం చేసిన కార్యక్రమ రాష్ట్ర కన్వీనర్ జి మనోహార్ రెడ్డి , ఖమ్మం పార్లమెంటరీ కో కన్వీనర్ తాండ్ర వినోద్ రావు*

*హాజరైన బీజేపి పార్లమెంటరీ పార్టీ శ్రేణులు,*

*మోడీ గ్యారెంటీ ని బలంగా క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్ళేందుకు ప్రణాళిక*

*ఉమ్మడి జిల్లా సమగ్ర అభివృద్ధికై మరోసారి మోదీ సర్కార్*

*ఖమ్మంలో కమల వికాసం తథ్యమని ధీమా వ్యక్తం చేసిన నాయకులు*

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** నగరంలోని శ్రీ శ్రీ హోటల్ లో బీజేపి పార్టీ ఆధ్వర్యంలో జరిగిన లాభార్థి సంపర్క్ అభియాన్, ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ వర్క్ షాప్ కార్యక్రమంలో జిల్లా పార్టీ శ్రేణులు,లాభార్థి సంపర్క్ కార్యక్రమ బాధ్యులు హాజరయ్యారు.ఒక ప్రణాళిక బద్ధంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారులను గుర్తించి,రానున్న రోజుల్లో బీజేపి ప్రభుత్వ సహకారంతో జరగనున్న మరింత అభివృద్ధిని వివరించాలని కోరారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు లాభార్థి సంపర్క అభియాన్ రాష్ట్ర కన్వీనర్ జి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపి సర్కార్ దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పేదలకు లబ్ది చేకూర్చే విధంగా అందించిన సంక్షేమ పథకాలను,కేంద్రం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మరొక్క సారి స్థానిక లబ్దిదారులకు గుర్తు చేయాలని కోరారు. దేశ వ్యాప్తంగా మోదీజీ సానుకూల పవనాలు మరొక్కసారి వీస్తున్న తరుణంలో,'ఖమ్మంలో కమలం, మోదీతో మనం' అనే నినాదంతో బీజేపి శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ దేశవ్యాప్తంగా 400 సీట్లు గెలిచే క్రమంలో ఖమ్మం ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకునే విధంగా పాటుపడదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు లాభార్థి ఇవి రమేష్ సంపర్క్ అభియాన్ కన్వీనర్ కో కన్వీనర్ విజయ రెడ్డి సీనియర్ నాయకులు దుద్దుకూరు వెంకటేశ్వరరావు నున్న రవి శ్యామ్ రాథోడ్ మంద సరస్వతి అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య నెల్లూరు కోటేశ్వరరావు పార్టీ జిల్లా నాయకులు,నియోజకవర్గ బాధ్యులు,కార్యకర్తలు,తదితరులు హాజరయ్యారు.

## సింగరేణి మండలంలో గాలి కుంటు వ్యాధి టీకాలు ప్రారంభం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి (కారేపల్లి మార్చి 15) మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం ప్రారంభమైంది. సింగరేణి మండల పశు వైద్యాధికారి ఎం.ఉపేందర్ టీకాను ప్రారంభించి మాట్లాడుతూ...సింగరేణి మండల వ్యాప్తంగా 41 గ్రామపంచాయతీలలో మండల పశు వైద్య సిబ్బంది గ్రామాలలో సందర్శిస్తూ పశువులకు వ్యాధి నివారణ టీకాలు అందజేస్తారన్నారు. మండలంలో 2 నుంచి 3 మందిని పశువైద్య సిబ్బంది తో బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు.3 నెలల వయసు పైబడిన పశువులన్నింటికీ ఉచితంగా టీకాలు ఇస్తామని చెప్పారు. గ్రామాలలో ప్రజాప్రతినిధులకు, పశుపోషకులకు సమాచారం ఇచ్చి చాటింపు చేయించి గ్రామాలకు ఉదయాన్నే వెళ్లి పశువులకు టీకాలు వేస్తామన్నారు.పశువులకు గాలికుంటు వ్యాధి ప్రమాదకరమైందని, ఈ వ్యాధి సోకిన పశువుల నోటిలో,కాళ్లలో పుండ్లు ఏర్పడి మేత మేయక,నడవలేక నీరసిస్తాయన్నారు. పాడి పశువుల్లో పాల ఉత్పత్తి పడిపోతుం దన్నారు. వ్యాధి సోకిన పశువులకు చికిత్స చేయకుంటే మరణిస్తాయన్నారు.పశువుకు టీకాలు వేసి చెవి పోగు వేసి పశువులు, వాటి యజమాని వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తామ న్నారు. పశుపోషకులు పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించి వ్యాధులు సోకకుం అవకాశాన్ని రైతులు వినియోగిం చుకొని తమ పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలన్నారు.

# జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

*జిల్లాలో ఏజెన్సీలోని సమస్యలపై సత్వర పరిష్కారం చూపాలి..*

*ఈనెల 20న గిరిజన హక్కుల సాధన మహా గర్జన సభ...*

*సింగరేణి గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్..*



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి15)ఖమ్మం జిల్లాలోని గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేయాలని గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ డిమాండ్ చేశారు.సింగరేణిలో శుక్రవారం జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా విభజన సందర్భంగా అప్పటి ప్రభుత్వం ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేస్తానని మాట తప్పిందన్నారు.ఏజెన్సీలో పోడు పట్టాలు ప్రజా వైద్యం అందుబాటులోకి తేవాలన్నారు.సింగరేణి మండలంలో గ్రామంలో ప్రజలు కోసం దూర ప్రాంతాలకు వస్తుందని చీమలపాడు ప్రాంతంలో అదనపు పీహెచ్ సీ ఏర్పాటుతోపాటు కారేపల్లి పీహెచ్ సీ ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని,108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక పోవటంతో గిరిజనుల కు ఉన్నత విద్య దూరం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు టాను నాయక్ 74 వ వర్ధంతి సందర్భంగా హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 20న జరగనున్న గిరిజన హక్కుల గర్జన సభను జయప్రదం చేయుటానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.గిరిజన సమస్యల పరిష్కార లక్ష్యంగా రాబోయే రోజుల్లో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాల రూపకల్పన మహా గర్జన సభ లో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మూడు బద్రు, భానోత్ వీరన్న,సుమన్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలకు లాటరీ పద్ధతిలో ఎంపిక



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :** హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్ రామాంత పూర్,బేగంపేట పాఠశాలలో మొదటి తరగతిలో ప్రవేశానికి ఐ.డి.ఓ.సి లో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధ్యక్షతన లాటరీ పద్ధతిలో ఎంపిక నిర్వహించినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.షెడ్యూల్డ్ కులాల కు చెందిన రెండు సీట్లకు గాను మొత్తం 24 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని,వీరిలో 1.బూరుగు ఆధ్య, తండ్రి శేఖర్,మధిర మండలం మునగాల ,2.కొండ మేడి అనన్య తండ్రి ఉపేందర్ రావు,ముదిగొండ మండలం పమ్మి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మైనార్టీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్:-ఎం.ఏ.మెహమూది



**వైరా సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ స్టడీ సర్కిల్,మైనారిటీల సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు య్.ఎ.వి.ని-సి.ఎస్.ఏ.టి 2025 పరీక్ష కోసం2024-2025. విద్యా సంవత్సరంలో(100) మైనారిటీ అభ్యర్థులకు(ముస్లిం క్రిస్టియన్ సిక్కు జైన్ బౌద్ధులు మరియు పార్సీలు) ఉచిత కోచింగ్ను ఇవ్వటం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎం ఏ మెహమూది ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి శిక్షణకు రిజర్వేషన్ నియామకం ప్రకారం మహిళా అభ్యర్థులకు33. 33% సీట్లు మరియు అన్ని రిజర్వ్ కేటగిరిలో వికలాంగులకు ఐదు శాతం సీట్లను కేటాయించడం జరుగుతుందని ఆయన అన్నారు. హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ స్టడీ సర్కిల్లో మొదటిసారి ప్రవేశం ఉందని,అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకొనవలాలని ఆయన తెలియజేశారు.ఈ ప్రవేశం పూర్తిగా మేరిట్ ప్రాతిపదికన ఉంటుందని,యుపిఎస్సీ( సీ సట్ 2025) యొక్క సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్టులు ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సాధారణ/ ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థుల ద్వారా15-03-2024 నుండి ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయని, దరఖాస్తులు స్వీకరించడానికి చివరి తేదీ12-04-2024 మరియు ప్రవేశ పరీక్ష తేదీ28-04-2024న అన్ని జిల్లాకేంద్రం లో గల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీస్ అభ్యర్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఖమ్మం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎంఏ మెహందీ తెలిపారు.మరిన్ని వివరములకు చరవాణి నెంబర్ 9704003002 కు సంప్రదించగలరని ఆయన సూచన చేశారు.

# తెలంగాణ ప్రభుత్వం మాల,మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం

## దళిత ఉద్యమకారులు గుంతేటి వీరభద్రం హర్షం



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** మార్చి 14 ఖమ్మం నగరం మాల, మాదిగ 16 ఉప కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు నేత దళిత ఉద్యమకారులు దళిత ఉద్యమ అవార్డ్ గ్రహీత సామాజిక ఉద్యమ కారుడు గుంతేటి వీరభద్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతేటి మాట్లాడుతూ ఆయా కులాల్లో చైతన్యానికి వారి ఆర్థిక అభివృద్ధికి ఈ కార్పొరేషన్ లు ఉపయోగపడతాయని గుంతేటి అభిప్రాయపడ్డారు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ ఇతర ఓసి కులాల్లో జనాభా ఆర్థిక ప్రాతిపాదికన కార్పొరేషన్లకు నిధులు కేటాయిస్తే ఆయా కులాల్లోని పేదలు ఆర్థికంగా అభివృద్ధిని సాధిస్తారని గుంతేటి వీరభద్రం హర్షం వ్యక్తం చేశారు

# మార్చి 28 న జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** మార్చి 15 ఖమ్మం నగరం ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం మార్చి 15 న జిల్లా బార్ అసోసియేషన్ హాల్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దిరిశాల కృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమావేశం లో 2023 -24 సంవత్సరాల బడ్జెట్ని ప్రవేశపెట్టి ఆమోదించారు. 2024-25 నూతన బార్ అసోసియేషన్ కమిటీని ఎన్నుకోవడం కోసం ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల అధికారిగా మారగాని శ్రీనివాసరావు, సహాయ ఎన్నికల అధికారులు గా కూరపాటి శేఖర్ రాజు, రాయల పావెల్ ను నియమించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మారగాని శ్రీనివాసరావు బార్ అసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసారు. ఈ నెల తేదీ 18 నుండి 20 వరకు నామినేషన్లు స్వీకరణ, 21న నామినేషన్లు పరిశీలన, 22 తేదిన నామినేషన్ల ఉపసంహరణలు, పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన ఉంటుందన్నారు. 28- 03- 2024 న పోలింగ్ నిర్వహించి అదే రోజు ఓట్లు లెక్కింపు ఫలితాలు ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

# పల్లె గ్రామీణ అంతర్గత రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత

*మండలంలోని గాదెపాడు ఎంపీటీసీ భూక్యా సోనీ జాంప్లు నాయక్*



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి (కారేపల్లి మార్చి15 )తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పల్లె గ్రామాలలో అంతర్గత రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని గాదెపాడు ఎంపీటీసీ,కాంగ్రెస్ పార్టీ నాయకురాలు భూక్యా సోనీ జాంప్లు నాయక్ అన్నారు.సింగరేణి మండలంలోని గాదెపాడు ఎస్సీ కాలనీలో ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఐదు లక్షలు,ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఐదు లక్షలు,మొత్తం 10 లక్షల రూపాయల నిధులతో కాంక్రీట్ రహదారుల నిర్మాణానికి శుక్రవారం ఎంపీటీసీ సోనీ కొబ్బరికాయ కొట్టి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను పక్కగా అమలు చేస్తుందని అన్నారు.రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ కు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి, ఆ సమస్యల పరిష్కారానికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు . కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాచేపల్లి శ్రీనివాసరెడ్డి ,ధారావత్ హరియా,లింగయ్య భాస్కరరావు, రంజిత్ కుమార్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ, కురములు కలెక్టరెట్ వద్దకు రావాలని పిలుపు

*జియంపియస్ సభ్యులు గాయం తిరుపతిరావు*

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** గొర్రెల పంపిణీ పథకంలో డీడీలు కట్టిన, బి లిస్టులో ఎంపికైన యాదవ్, కురుమల లబ్ధిదారులు ఈ నెల18న సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్దకు చేరుకోవాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం (జియంపియస్) ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు ఈ నెల 18తో పూర్తవుతుందని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లో గొర్రెల డీడీ కట్టిన వారికీ బి లిస్టులో ఎంపికైన యాదవ్, కురుమమలకు రూ. 2 లక్షలు బ్యాంకు ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. నేటి వరకు ప్రభుత్వం ఎక్కడ ఈ విషయంపై స్పష్టత ఇవ్వలేదని తెలిపారు. ఇటివల పెట్టిన బడ్జెట్లో ఈ పథకానికి నిధుల కేటాయింపు చేయలేదని, మంత్రివర్గంలో కార్పొరేషన్ల ప్రకటన తప్ప ఇచ్చిన 2 లక్షల హామీ ప్రస్తావన లేదని బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే జిల్లాలో 11వేల మంది రూ.50 కోట్లు డిడీలు చెల్లించి 18 నెలలు గా వడ్డీలు చెల్లించి నష్టపోయారని ఇప్పుడు 3 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నారు. కొంతమంది ఇంకా వడ్డీలు కట్టలేక డిడి డబ్బులు వెనక్కి తీసుకొంటున్నారని పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం దృష్టికి సమస్యను తెచ్చేందుకోసం, జిల్లా కలెక్టర్ కి సమస్యను విన్నవించేందుకోసం జిల్లాలో యాదవ్, కురుమలంతా కలెక్టరేట్ కార్యాలయం వద్దకు రావాలని పిలుపునిచ్చారు.





శుక్రవారం తెలంగాణ మండల పంచాయతీ అధికారుల సంఘ రాష్ట్ర డైరీని అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీ సత్య ప్రసాద్ ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లాలోని మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు

# సెక్టార్ అధికారులు తమ విధులు బాధ్యతల పట్ల అవగాహన కలిగి ఉండాలి

## –జిల్లా కలెక్టర్ వీపి గౌతమ్





**ఖమ్మం,(సూర్య బ్యూరో):**

సెక్టార్ అధికారులు తమ విధులు, బాధ్యతల పట్ల పూర్తి అవగాహన కలిగివుండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్ట్రేట్ లోని సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘ నియమ, నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. సెక్టార్ అధికారుల విధులు మూడు అంచెలుగా వుంటాయని, పోలింగ్ కు 72 గంటల ముందు, పోలింగ్ కు ఒక రోజు ముందు, పోలింగ్ రోజున విధులు కీలకమని అన్నారు. సెక్టార్ అధికారులు వల్నరబులిటి మ్యాపింగ్ చేయాలన్నారు. వల్నరబులిటి గ్రూప్స్, ఎవరు చేస్తున్నారు గుర్తించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు చేయాలన్నారు. గడచిన ఎన్నికల్లో 10 శాతం కంటే తక్కువ పోలింగ్, 90 శాతం కంటే ఎక్కువ పోలింగ్ జరిగి, ఒకే అభ్యర్థికి 75 శాతం కంటే ఎక్కువ ఓట్లు పోలయిన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ ప్రక్రియ ఆగిన కేంద్రాలు, ఏఎస్ డి జాబితా అసాధారణంగా ఉన్న పోలింగ్ కేంద్రాలు ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వల్నరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లు స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఓటుహక్కు వినియోగించుకొనేలా నమ్మకం కలిగించాలన్నారు. సెక్టార్ అధికారులు గత ఎన్నికల్లో పోలింగ్ శాతం, జెండర్ రేషియో చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత రెండు ఎన్నికల్లో ఎంసిసి అతిక్రమణలపై దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు, ఒక సెక్టార్ అధికారికి గరిష్టంగా 12 పోలింగ్ కేంద్రాల కేటాయింపు ఉంటుందని, సెక్టార్ అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్ పై పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. సి-విజిల్ యాప్ పై విస్తృత ప్రచారం కల్పించి, పెద్దఎత్తున యువత తో యాప్ డౌన్లోడ్ చేయించాలన్నారు. 1950 కాల్ సెంటర్ పై విస్తృత ప్రచారం చేయాలన్నారు. స్థానిక యువతతో సమావేశాలు ఏర్పాటుచేసి, వారికి అవగాహనతో పాటు చైతన్యం కల్పించాలన్నారు. ఇవిఎం ల రవాణా చాలా2జాగ్రత్తగా చేయాలన్నారు. ఇవిఎం ల రవాణాను జిపిఎస్ ఉన్న క్లోస్డ్ వాహనంలోను, ఎస్కార్ట్ తోపాటు చేపట్టాలన్నారు. సెక్టార్ అధికారులు హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే పై అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, అప్రమత్తంగా వుంటూ, సమర్థవంతంగా నిర్వర్తించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపీఎస్ మౌనిక, అదనపు డిసిపి జి. ప్రసాద రావు, జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె. శ్రీరామ్, ఆర్డీవోలు, ఏసీపీలు, సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

## –ట్రాఫిక్ ఏసీపీ





**ఖమ్మం సూర్య బ్యూరో..**

ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా ఆటోలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో శుక్రవారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆటో డ్రైవర్లు, సంఘాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ అంతరాయాన్ని నియంత్రించేందుకు దృష్టి పెట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా రైల్వేస్టేషన్ మరియు బస్టాండ్, వైరా రోడ్డు ప్రాంతం నిత్యం ప్రయాణికులతో, ఆటోలతో రద్దీగా ఉంటుంది కాబట్టి ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత విషయంలో అవగాహన కలిగి ఉండాలని,మద్యం తాగి వాహనాలు నడుపొద్దని, ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని, మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే ఆకతాయిలపై చర్యలు తప్పవని తెలిపారు. "మీ ఆటోలో కూర్చున్న ప్రయాణీకులతో మర్యాదగా మాట్లాడాలని సూచించారు. అదేవిధంగా ఎక్కడబడితే అక్కడ ఆటోలు నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందనే విషయాన్ని గ్రహించి ఆటోలు క్రమపద్ధతిలో నడుపుకోవాని సూచించారు. డ్రైవర్లందరూ తప్పనిసరిగా యూనిఫాం, డ్రైవింగ్ లైసెన్స్‌లు, వారి వాహనాలకు ఆర్ సీ కలిగి ఉండాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ఆటోలను కట్టడి చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో నగరంలో పోలీసులు తీసుకునే చర్యలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన పలు ప్రమాదాల సంఘటనల్లో ఆటోలు కారణంగా మారుతున్నాయని, ఇలాంటి సంఘటలనకు దూరంగా ఉంటూ...తమ ప్రయాణాలు సాఫీగా సాగించుకోవాలని పెర్కొన్నారు నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపి ప్రమాదాల భారీన పడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ మోహన్ బాబు, ఎస్సై రవి, వెంకన్న, ఆర్ఎస్సై సాగర్ పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

## –జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

బాల్య వివాహల నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మహిళా,శిశు, వికలాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో బాల్య వివాహాల నిర్మూలన, బాలల సంక్షేమ సమితి,జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణలో ఉన్న శిశువుల వివరాలు,పిల్లల దత్తతపై ఆయన సమీక్షించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల సంక్షేమ సమితి,బాలల పరిరక్షణగా విభాగం,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సభ్యులకు సమావేశం నిర్వహించారు.దీనిలో భాగంగా బాలల సంక్షేమ సమితి యందు హాజరైనటువంటి పిల్లలు ఎంతమంది బాల్యవివాహాల గురించి,ఎంతమంది అటువంటి కేసులు మన దృష్టికి రాగానే ఫైల్ చేసిన ఎఫ్ఐఆర్లు ఎన్ని? ఎటువంటి చర్యలు తీసుకున్నారు? అటువంటి పిల్లలు గురించి అడిగి తెలుసుకున్నారు. బాల్యవివాహాలు ఎక్కువగా వస్తున్నటువంటి మండలాల మీద దృష్టి పెట్టాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వచ్చినటు వంటి కాల్స్ సమాచారం పూర్తి వివరాలతో నమోదు చేసుకోవాలన్నారు.ప్రతి నెల ఫాలో అప్ చేయాలన్నారు. బాల్యవివాహాలు అయినట్లు గుర్తించితే వెంటనే ఎఫ్ఐఆర్ చేయాలన్నారు.బాల్య వివాహం జరిగిందని తెలిస్తే మండల తహసీల్దారుల చేత బైండవర్ చేయించి ఒక లక్ష వరకు ప్రభుత్వానికి కట్టించే విధంగా బైండ్వరు చేయించాలన్నారు.అది బ్రేక్ చేసిన వారి మీద చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దత్తతకి దరఖాస్తు చేసుకోవాలనుకున్న దంపతులకు అవగాహన కల్పించి వారు దరఖాస్తు చేసుకునేలా వారికి వివరాలు తెలియజేయలన్నారు . దరఖాస్తు చేసుకున్న దంపతులు నిర్వహించే గృహ అధ్యయన రిపోర్ట్ సకాలంలో నిర్వహించాలనారు.దత్తతకి వచ్చిన పిల్లల రిపోర్టు కూడా సకాలంలో నిర్వహించాలి. ఆపరేషన్ స్మైల్ అండ్ ముస్కాన్లు రెస్క్యూ అయిన పిల్లల యొక్క ప్రస్తుత స్థితి గురించి అడిగి తెలుసు కున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి,డి.సి. పి.ఓ. విష్ణు వందన,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు లక్ష్మయ్య, లింగయ్య,అనిత పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలసిన అడిషనల్ డీసీపీ అడ్మిన్



**ఖమ్మం సూర్య బ్యూరో**

ఇటీవల అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా భాధ్యతలు స్వీకరించిన ఏ. నరేష్ కుమార్ శుక్రవారం జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం సూర్య బ్యూరో:**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో శనివారం పర్యటించ నున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9:30గంటలకు కూసుమంచి లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. ఉదయం 10గంటలకు జీళ్లచెర్వులో సీసీ రోడ్లను ప్రారంభిస్తారని తెలిపారు. ఉదయం 11గంటలకు నేలకొండపల్లి మండలం చెన్నారంలో ఆర్అండ్ బీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అక్కడే కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12గంటలకు చెర్వుమాదారంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అదేవిధంగా ఒంటిగంటకు కైకొండాయిగూడెంలో సీసీరోడ్లకు, డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు మహబూ బాబాద్ లో జరిగే మహబూబాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరవుతారని తెలిపారు. కావున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ఖమ్మం నగరాన్ని ఆదర్శ నగరం గా తీర్చి దిద్దుతాం

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ఖమ్మం నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి నగరంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. 49వ డివిజన్ లో రూ. 70.21 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు రామాలయం సెంటర్ వద్ద, 57వ డివిజన్ వికలాంగుల కాలనిలో రూ. 72 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, 5వ డివిజన్ యూపీహెచ్ కాలనిలో రూ. 72 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, 2వ డివిజన్ ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వద్ద రూ. 72 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, 8వ డివిజన్ గోపాలపురం లో రూ. 72 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, 27వ డివిజన్ శ్రీనివాస నగర్ లో రూ. 74 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, రూ. 25 కోట్ల అంచనాలతో చేపట్టే ఖమ్మం- కొదుమూరు 2 లైన్ల ఆర్ అండ్ బి రహదారిని 4 లైన్ల రహదారిగా అభివృద్ధి, పటిష్ట పరిచే పనులకు మంత్రి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వికలాంగుల కాలనీ వద్ద జరిగిన సిసి రోడ్, సైడ్ కాల్వల శంఖుస్థాపన సందర్భంగా నగరపాలక సంస్థ సిబ్బందికి చెందిన సెప్టిక్ ట్యా%శీ%క్ క్లినింగ్ వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. ఇట్టి మెషీనరీని నగరపాలక సంస్థ కు చెందిన లిక్విడ్ వేస్ట్ పై పనిచేసే వారికి, మ్యానువల్ స్కావెంజింగ్ కాకుండా, మిషనరీతో క్లినింగ్ చేసేట్లుగా, నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్షియల్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై రుణ సౌకర్యం ద్వారా అందించబడింది. ఇట్టి యూనిట్ విలువ రూ. 19.34 లక్షలు కాగా, సబ్సిడీ మొత్తం రూ. 8.50 లక్షలు, సబ్సిడీ పోనూ మిగులు మొత్తం వాయిదాలలో చెల్లించాల్సి ఉంటుంది. ఇట్టి మెషినరీ నగరపాలక సంస్థ ఎంగేజ్ చేసుకొని, వారికి ఉపాధి కల్పిస్తుంది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.









# ప్రజా ప్రతినిధులారా...కాస్త ఆలోచించండి!

**వాస్తవాన్ని గ్రహించండి**

**తప్పుని తప్పు అంటే తప్పుడు పిటిషన్లా**

**తెగబడుతున్న మట్టి మాఫియా**

**చేతులు ఎత్తేస్తున్న అధికారులు**



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :** పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు పాటు పాలించిన భారాస పార్టీలో కొంతమంది చోటా, మోటా నాయకుల ఆగడాలకు, నియంతృత్వ పోకడలకు విసుగెత్తిన ప్రజలు, తమలోని ఓపిక నశించి పాలిస్తున్న నాయకులపై వ్యతిరేకతను కూడగట్టుకుని, మార్పు కోసం బిఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్ చేతికి పగ్గాలు అప్పచెప్పారు. క్రింది స్థాయిలో ఈ 10 సంవత్సరాల పాటు నియంతలా ప్రవర్తించిన కొంతమంది నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన మొదలవగానే ఒక్కసారిగా రెండు చేతులు విరిగిన అవిటి వాడిలా దిక్కుతోచని స్థితిలో మోసే జెండాలను సైతం మరుగున పడేసి అధికార పార్టీ నాయకులతో కుల, మత పరంగా జతకట్టి అవినీతి, అక్రమాలకు పాల్పడుతు తమ పంతం నెగ్గించుకోవడానికి నానా తంటాలు పడుతున్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వంలోనూ అవినీతి అక్రమాలకు పాల్పడుతుంటే, ఇదేమిటి అని ఎవరైనా ప్రశ్నిస్తే అక్రమ పిటిషన్లు పెడుతూ, పంచాయతీలను చోటా నాయకుల ద్వారా మంత్రులు, శాసనసభ్యులచెంతకు చేరుస్తున్నారు. కొంత మంది మంత్రులు, శాసనసభ్యులు ఈ చోటా నాయకుల మాటలు విని వాస్తవ, అవాస్తవాలను సైతం గ్రహించకుండా తమ చెంతకు వచ్చిన వారిదే నిజమని నమ్మి అధికారులకు ఆదేశాలు ఇస్తుండటంతో ఏ తప్పు చేయకపోయినా,తప్పుని తప్పని ప్రశ్నించిన వారు అక్రమ పిటిషన్లతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇటువంటి ఘటనలతో సామాన్య ప్రజలు బలవుతున్నారు. ఇందులోనూ విశేషమేమిటంటే ప్రస్తుత ప్రజాప్రతినిధుల వెంట కష్టకాలంలో కూడా అక్రమ కేసులకు సైతం భయపడకుండా వెంట నడిచిన కార్యకర్తల మీద ఈ చోటా నాయకులు తమ బలగాన్ని తీసుకొని ప్రజా ప్రతినిధుల చెంతకు చేరగానే కనీసం వాస్తవాలను గ్రహించకుండా చర్యలకు పూనుకుంటున్నారు అంటే రాజకీయం అంటేనే ఒక బూతు అని మేధావులు ఉచ్చరించడంలో తప్పేమీ లేదని సామాన్యులు భావిస్తున్నారు. ఈ తంతుని ఆసరా చేసుకుని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో మాఫియా గాళ్లు రెచ్చిపోతున్నారు. అవినీతి, అక్రమాలు చేసుకుంటూ అడ్డంగా బుక్కయినా 20 మందిని కార్లలో తమ వెంట ఎక్కించుకొని ప్రజా ప్రతినిధులు చెంతకు పోగానే వాళ్ళు చెప్పింది నిజమే అని నమ్మి అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు సైతం చేసేదేమీ లేక వాస్తవాలు తెలిసిన ప్రజా ప్రతినిధులు మాటను తీసేయలేక అమాయకులపై చర్యలు తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని కొంతమంది అధికారులు బాహటంగానే చర్చించుకుంటున్నారు అనేది సమాచారం. ఈ పోకడలు ఇలాగే కొనసాగితే అతి తక్కువ సమయంలోనే ప్రజా వ్యతిరేకతను మోటగట్టు కోవలసిన పరిస్థితి నెలకొంటుందని మండల ప్రజలు అంటున్నారు. కనీసం ఇప్పటినుంచైనా ప్రజా ప్రతినిధులారా మీ చెంతకు చేరిన పంచాయతీలలో వెంట వచ్చిన మంది మార్బలాన్ని కాకుండా వాస్తవాలను గ్రహించి అధికారులకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఐకెపి కార్యక్రమాలకు ఉపయోగపడని స్త్రీ శక్తి భవనం



- ఏళ్లు గడిచిన ఉపయోగంలోకిరాని వైనం
- అద్దె భవనంలో కొనసాగుతున్న సర్కారు ఐకెపి కార్యాలయం
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు

**మధిర :సూర్య (మేజర్ న్యూస్) :** స్త్రీ శక్తి భవన నిర్మాణం పూర్తి అయి ఏళ్లు గడిచిన ఐకెపి, ఈజీఎస్ కార్యక్రమాలకు ఉపయోగపడట్లేదని, ఇది ముమ్మాటికి ప్రజల సొమ్ము దుర్వినియోగానికి, అధికారుల నిర్లక్ష్యానికి అర్థం పడుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.మండల కేంద్రమైన మధిర లో 13 సంవత్సరాల క్రితం ప్రాంభించిన స్త్రీ శక్తి భవన నిర్మాణం పూర్తి చేసుకున్న అధికారుల నిర్లక్ష్యంతో ఉపయోగానికి నోచుకోలేదు.రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ, ఎన్ఆర్జీఎస్ (ఈజీఎస్) సిబ్బంది కోసం 35 లక్షల రూపాయలు కేటాయించి కార్యాలయం నిర్మాణం 2011లో చేపట్టారు. కాని నిర్మాణం పూర్తి అయి నప్పటికీ ఈ భవనం నిరుపయోగంగా ఉంది. భవనం పూర్తి అయ్యి రంగులు వేసినప్పటికీ ఆ తర్వాత నుంచి ఎవరూ పట్టించుకోకపోవడంతో ఇప్పటికీ అద్దె భవనాలలో విధులు నిర్వర్తిస్తున్నారు. భవనం పూర్తి అయి 13 సంవత్సరాలు దాటినా ఇంత వరకు పట్టించుకునే నాథుడే లేడు. స్త్రీశక్తి భవనాన్ని ఉపయోగంలోకి తెచ్చేది ఎప్పుడు%ౄ%? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గతంలోసంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లిన ఉపయోగం లేకుండా పోయిందని వాపోతున్నారు. అదనపు నిధులు ఖర్చు పెట్టి నిర్మాణం చేపట్టినప్పటికీ దానిని వినియోగించుకోకపోవడం ప్రజాధనం దుర్యోగం అయినట్లేనని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.చాలీచాలని అద్దె భవనాల్లో వెలుగు కార్యాలయం కొనసాగు తోంది. ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయానికి ఒక్క గది కేటాయించడంతో అక్కడ విధి నిర్వహణలో సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్త్రీశక్తి భవనం కంటే ఏడేనకలు ప్రారంభించిన సబ్ రిజిస్టర్ ఆఫీస్, ఫారెస్ట్ ఆఫీస్ మొదలైన ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం పూర్తిచేసుకొని వాటిని ఉపయోగంలోకి తెచ్చుకొని కార్యకలాపాలు సాగిస్తుంటే... ముందుగా ఏర్పాటు చేసిన స్త్రీశక్తి భవనంలో వెలుగు కార్యక్రమాలు జరపటానికి వచ్చిన ఇబ్బంది ఏమిటంటున్నారు స్థానికులు. ప్రతినిత్యం క్రయవిక్రయాల కోసం ఆస్తుల రిజిస్ట్రేషన్ ల కోసం ఎంతోమంది సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కు రాకపోకలు చేస్తూ ఉంటారు వారికి లేని ఇబ్బంది ఐకెపి ఈజీఎస్ కార్యక్రమాలు నిర్వహించడానికి ఏమిటి అడ్డు ? అని గుసగుసలాడుతున్నారు. ఇదంతా అధికారులు నిర్లక్ష్యమేనని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఖాళీగా ఉన్న స్త్రీ శక్తి భవనం కిటికీలు దర్వాజాలు చదలుబట్టి ఊడిపోవడం వల్ల రాత్రులు ఈ భవనం మందుబాబులకు,అసాంఘిక కార్యక్రమాలకు నేలవుగా మారుతుంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు ఉన్నతాధి కారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న స్త్రీ శక్తి భవనాన్ని వేంటనే ఉపయోగం లోకి తెచ్చి ఐకెపి ఈజీఎస్ కార్యక్రమాలను స్త్రీశక్తి భవనంలోకొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు.





## శ్రీ మోక్ష వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ





పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని గుడిపాడు గ్రామంలో శ్రీ మోక్ష వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి కళ్యాణ ఆహ్వాన పత్రికను శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ ఎన్ ఎస్ ఆర్ తండ్రి నల్ల రామ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరంమున్సిపాలిటీ కమిషనర్ స్వామికి పాల్వంచ మండలం గుడిపాడు గ్రామంలో శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి కళ్యాణ ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ అధ్యక్షుడు అరెం ప్రశాంత్,కోరేం రమేష్, పొన్నంపల్లి తిరుమల రాజ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అరేం ప్రశాంత్, వెంకటేశ్వర రెడ్డి, ఆదివాసి సీనియర్ నాయకులు సోయం సత్యనారాయణ,మాజీ ఉపసర్పంచ్ వందరోజుల శీను, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ రావు, కోరం రమేష్, పొన్నంపల్లి తిరుమల రాజు పాల్గొన్నారు.

## సురక్షిత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

బూర్గంపహాడ్ సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థినులకు సురక్షిత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు గుదిగొండ్ల రవికుమార్ శుక్రవారం పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుదిగొండ్ల మాట్లాడుతూ త్వరలో పది పరీక్షలు రాయబోత్తున్న విద్యార్థినులకు ఏడు రకాల వస్తువులను పరీక్షా సామాగ్రిగా అందించడం జరిగిందని, ఎలాంటి వత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తోకల రవిప్రసాద్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.




## సైనిక్ స్కూల్ ఫలితాలలో బ్రిలియంట్ విద్యార్థుల ప్రతిభ





బూర్గంపహాడ్ సూర్య(మేజర్ న్యూస్) – మండలపరిధిలోని సారపాక బ్రిలియంట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు సైనిక్ స్కూల్ ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబర్చినట్లు విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్ శుక్రవారం తెలిపారు. గురువారం ప్రకటించిన జాతీయస్థాయి సైనిక్ స్కూల్ ఫలితాల్లో జి రుత్విక్ రామ్ జయభార్గవ్, దీపక్ సాయి ,శ్రీరామ్ తేజ్, పృథ్వీసాయిచరణ్ రెడ్డి, నేత్ర నిఖిల్, అజయ్ కుమార్ ,గౌతమ్ సీట్లు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను బిఎన్ఆర్ పాటుపాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. బీఎన్ఆర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది సైనిక్ స్కూల్, నవోదయలో సీట్లు సాధించడం బ్రిలియంట్ పాఠశాలకు ఆనవాయితీగా వస్తోందని, ముమ్ముందు కూడా సీట్లు సాధిస్తామని తెలిపారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**-పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ దుర్గాభవాని**



పినపాక,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని గ్రామాల్లో ఏర్పాటు చేసే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిరపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ దుర్గా భవాని కోరారు. శుక్రవారం ఉప్పాక గ్రామపంచాయతీ పరిధిలో గల ఎర్రగుంట వలస ఆదివాసి గ్రామంలో వైద్య శిబిరాన్ని ఎమ్ఎల్ హెచ్పి రామరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గాభవాని మాట్లాడుతూ వలస ఆదివాసి గ్రామాలతో పాటు గ్రామ పంచాయతీల పరిధిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అలాగే ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. వేసవిలో బయటికి వెళ్లేటప్పుడు వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నందున ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి అని తెలిపారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. గ్రామాల్లో నాటు మందులు వాడకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించిన టీడీపీ నేత ముద్రగడ వంశీ



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ ముద్రగడ వంశీ ఈనెల18 నుండి జరగబోయే 10వ తరగతి పరీక్షలు రాస్తున్న జేబీఎస్ ఉన్నత పాఠశాల, మెయిన్ రోడ్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అయిన పరీక్ష ప్యాడ్, పెన్ను, షార్ప్నర్ , పెన్సిల్,స్కేల్ తో కూడిన సెట్ ను శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ విద్యార్థి దశలో పదవ తరగతి పరీక్షలు చాలా కీలకమైనవని, ఉన్నత శిఖరాలకు ఎక్కవలసిన మొదటి మెట్టు పదవ తరగతి తో మొదలవుతుందని అట్టి విద్యార్థులకు ప్రోత్సహరంగా తన వంతు సాయంగా పరీక్ష సామాగ్రిని అందించానని తెలిపారు. తమలక్ష్యాలకు తగిన విధంగా మంచిగా చదివి పరీక్షలు రాయాలని, తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని హృదయపూర్వకంగా వారిని దీవిస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఆచార్యులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ముద్రగడ వంశీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెయిన్ రోడ్ హై స్కూల్ హెచ్ఎం టివిఆర్ఎన్. స్వామి, టీ.ఎన్. యస్. ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు, పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ,టీడీపీ నాయకులు కారు నర్సయ్య, శ్యామ్ తీవారి, శ్రీవెద్, వినీత్, చింటూ, శ్యామ్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ భూమి పూజ లో పాల్గొన్న తాండ్ర ప్రభాకర్



ములకలపల్లి,సూర్య (మేజర్‌న్యూస్) –మండలపరిధిలోని చపారాలపల్లి గ్రామంలో ఐటిడిఏ ద్వారా మంజురైనా సిసి రోడ్‌కు శుక్రవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నాయకత్వం లో మండలంలో మారుమూల గ్రామల అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు జగదీష్, సున్నం సుధాకర్, శనగపటి రవి, ఖధర్ బాబా,కటికనేని ఆదిత్య,మాచినేని మునేస్వరావు, నున్న జగదీష్, చీకటి ముతయ్య, చీకటి వెంకటేశ్వరావు, గుడిపూడి పుల్లారావు, గద్దె వెంకటేశ్వరావు, తన్నీరు లోకేష్, తన్నీరు నాగయ్య,చీకటి పిచ్చయ్య, పంచాయతీ సెక్రటరీ కృష్ణ కాంత్, కోర్స వెంకట్,మరియు నాయకులు గ్రామపెద్దలు తధితరులు పాల్గొన్నారు.

## కొట్టి ఆధ్వర్యంలో నామ జన్మదిన వేడుకలు

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –లక్ష్మీదేవిపల్లి మండల ఆధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు పార్లమెంటరి ప్రతిపక్ష నాయకుడు నామా నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ వేడుకల్లో ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాష, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, ప్రశాంతి నగర్ మాజీ సర్పంచ్ చింటూ, బిఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా రామకోటి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు తుంపురి ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ షఫీ, మురళి, బానోత్ చిన్న, మెరుపు రమేష్, లావుడియా వెంకటేష్, బోడ శీను, రేగళ్ళ జాను తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి సంస్థ లో 327 పోస్టులను నోటిఫికేషన్ విడుదల



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి బొగ్గు గనుల సంస్థలో ఆయా విభాగాలలో ఖాళీగా ఉన్న 327 పోస్టులను ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో (ఎక్స్టర్నల్) ఎంప్లాయ్మెంట్ నోటిఫికేషన్ , 813 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు భర్తీ చేయుటకు గురువారం సాయంత్రం నోటిఫి కేషన్ జారీ చేశామని జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఆర్సి కే.బసవయ్య పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో (ఎక్స్టర్నల్) భర్తీ చేయనున్నఈ పోస్టులకు ఏప్రిల్ 15 తేదీ నుంచి మే నెల 05 వరకు ఆన్ లైన్లో దర ఖాస్తు చేసుకోవచ్చని పూర్తి వివరాల కోసం ఏప్రిల్ 15 తేదీ తేదీ నుంచి సింగరేణి సంస్థ వెబ్సైట్ లో చూడాలని తెలిపారు. అంతర్గత (ఇంటర్నల్) పద్ధతిలో భర్తీ చేయనున్నఈ పోస్టులకు మార్చి 20 తేదీ నుంచి 30 వ తేదీ వరకు ఆన్ లైన్లో దర ఖాస్తు చేసుకోవచ్చని పూర్తి వివరాల కోసం మార్చి 20 వ తేదీ నుంచి సింగరేణి సంస్థ వెబ్సైట్ చూడవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా బసవయ్య మాట్లాడుతూ సంస్థ ఛైర్మన్ , మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో (ఎక్స్టర్నల్) 327 పోస్టులకు,అంతర్గత అభ్యర్ధుల కొరకు 813 పోస్టుల కొరకు నోటిఫికేషన్ జారీచేశామని తెలిపారు. ఇవే కాక 2024 మార్చ్ 6వ తేదీన అంతర్గత అభ్యర్ధుల కొరకు 173 పోస్టుల కొరకు నెలలో సింగరేణి సంస్థ లో ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో భర్తీ చేయుటకు మొదటి విడతగా 272 పోస్టుల భర్తీకి 2024 ఫిబ్రవరి 22న ఎంప్లాయ్మెంట్ నోటిఫికేషన్ నెంబర్ 01/2024 ప్రకారం విడుదల చేశామని తెలిపారు. ఈ పోస్టులన్నీ వ్రాతపరీక్షా ఆధారముగా పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులను నమ్మి ఎవరు మోసపోవద్దని, ఎవరైనా సామాజిక మాధ్యమాలలో మెసేజ్ ,ఫోన్ చేసి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే ప్రలోభాలకు గురికాకుండా వెంటనే ఏసిబి లేదా సింగరేణి సంస్థ విజిలెన్స్ డిపార్ట్మెంట్ వారికి తేలేయజేయాలని అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# వేసింగి సాగులో పంట మార్పిడి చేబడితే లాభాలు

- శాస్త్రవేత్తలు, నవీన్, శ్రీనివాస్
- తక్కువ నీటి వసతి కలిగిన రైతులు చిరుధాన్యాలు అధిక దిగుబడి
- కౌన్సిలర్ భుక్య శ్రీనివాస్
- ప్రభుత్వం రైతులను అల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సహిస్తుంది
- అందుకు రైతులు సన్నద్ధం కాగలరు
- వ్యవసాయ అధికారులు గోపాలరావు, అనూష





కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్న్యూస్) – వేసంగి సాగులో నూనె గింజల పంటలతో పంట మార్పిడి చేపడితే లాభాలు పొందవచ్చని కృషి విజ్ఞానం కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్ నవీన్, డాక్టర్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారులు గోపాల్ రావు, అనూష రైతులకు సూచించారు. శుక్రవారం కొత్తగూడెం మండలం పరిధిలోని మున్సిపల్ 11వ వార్డు లోని చిట్టి రామవరం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయం అధికారులు, కృషి విజ్ఞానం కేంద్రం వారి సారథ్యంలో ఈరోజు రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 11వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, మాట్లాడుతూ తక్కువ నీటి వసతి కలిగిన చిన్న సన్నకార రైతులు చిరుధాన్యాల పంటల సాగు చేయవలసిందిగా అలాగే ఆయిల్ ఫామ్ సాగు వైపు మల్లవలసిందిగా రైతులను తెలిపారు. పీఎం కిసాన్ లబ్ధిదారులకు పీఎం కిసాన్ వికేవైసీ పై అవగాహన కల్పిస్తూ ఆన్లైన్ చేయడం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్తలు నవీన్, శ్రీనివాస్, వ్యవసాయ అధికారులు గోపాలరావు ,అనూష, కామన్ సర్వీస్ సెంటర్ సిబ్బంది పాషా, దుర్గ ,తండా చిన్న సన్నకార రైతులు గోబ్రియా నాయక్, శ్రీను, అమ్ములు, మురళి, జోడియా, శంకర్ ,జీవ, సక్రం, బిచ్చు ,రాము, పూర్ణ, రంగమ్మ, కమల, పద్మ, జ్యోతి, సరోజ, జుమ్మి, పాల్గొన్నారు.

# రైతులు మేలైన విత్తనాలను ఎంచుకొని అధిక దిగుబడులు పొందాలి





**– ప్రభాత్ అగ్రి బయోటిక్ లిమిటెడ్ కంపెనీ డిప్యూటీ జిఎం శ్రీనివాస్ రెడ్డి**

గుండాల, సూర్య (మేజర్న్యూస్) – రైతులు మేలైన విత్తనాలను ఎంచుకొని అధిక దిగుబడులు పొందాలని ప్రభాత్ అగ్రి బయోటిక్ లిమిటెడ్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ముత్తాపురం గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభాత్ అగ్రి బయోటిక్ లిమిటెడ్ కంపెనీ వారి యొక్క మొక్కజొన్న విత్తనం నాణ్యమైనదని వర్షాభావ పరిస్థితులను తట్టుకొని మంచి దిగుబడులను ఇస్తుందని అన్నారు. ఈ విత్తనం వాడిన రైతులు తమ అనుభవాలను సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, డిస్ట్రిబ్యూటర్ మానాల ప్రణీత్, కంపెనీ ప్రతినిధులు పాండు రంగారెడ్డి, సుబ్బారావు, రమేష్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సురేష్ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని అమేర్ధ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు ఇరుగు సురేష్ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న పినపాక శాసనసభ్యులు వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి ఆయన పార్థేవ కృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరిగంటి బిక్షమయ్య, జడ్పీ కో ఆప్షన్ ఎండి షరీఫుద్దీన్, మండల కో ఆప్షన్ ఎస్కే ఖదీర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఓరుగంటి రమేష్, గాదే కేశవ రెడ్డి యువజన నాయకులు పర్వత నరేష్, వలబోజు మురళి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలి



– డైరెక్టర్ (పా) కి మెమోరాండం అందించిన సిఐటియు.

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు కొరకు డైరెక్టర్ (పా) ఎస్ .వి. కె. శ్రీనివాస్ కి సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ – సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు , రాష్ట్ర కమిటీ సభ్యులు విజయగిరి శ్రీనివాస్ మెమోరాండం అందజేసారు. ఈ పథకం అమలు చేయడం వల్ల కంపెనీ పై ఎలాంటి ఆర్థిక భారం పడదని దానికి సంబంధించిన పూర్తి వివరాలను అందజేశారు. ఈ పథకం అమలు చేయడంతో మరొక అనుసంధానంగా ఉన్న పెర్క్ పై ఇన్ కం టాక్స్ సమస్య పరిష్కరించబడుతుందని, కంపెనీ క్వార్టర్స్ పై మెయిన్టేనెన్స్ ఆర్థిక తగ్గుతుందని వివరించడం జరిగింది. వివిధ ఏరియాలో ఉన్న కంపెనీ ల్యాండ్ వివరాలు, శిథిల వ్యవస్థలో ఉన్న కంపెనీ క్వార్టర్స్ వివరాలు పూర్తి సమాచారం అందించి చర్చించారు. ఇందుకు యాజమాన్యం సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## నేడు మాదిగల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి

**– మాదిగ యూత్ జేఏసీ జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్**



పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) – మాదిగలకు 12 % రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పర్యటిస్తున్న మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి శనివారం మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచేయనున్నారు. ఈ నెల 16న జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాదిగ యూత్ జేఏసీ జిల్లా అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కేంద్రంలోని, బస్ స్టాండ్ దగ్గరలో గల పకృతి ఆశ్రమంలో శనివారం సాయంత్రం 4గం.లకు, "మాదిగ ఆత్మీయ సమ్మేళనాన్నికి భద్రాద్రి జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాలుగొని విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ పథకాలే మహిళలకు శ్రీరామ రక్ష

**– ప్రభుత్వాన్ని విమర్శించడమంటే మనల్ని మనం అవమానించుకోవడమే**

**– పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే రాష్ట్రంలోని మహిళలకు, పేద ప్రజలకు శ్రీరామ రక్ష అని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన పినపాక మండలంలో పర్యటనలో భాగంగా ఈ బయ్యారం, మల్లారం గ్రామపంచాయతీ కార్యాలయాలను ప్రారంభించారు. అనంతరం గ్రామస్తుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రతి ఒక్కరినీ పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళలకు మేలు జరిగే విధంగా రూపకల్పన చేశారని తెలిపారు. మహిళలు బాగుంటేనే వారి ఇల్లు బాగుంటుందని, తద్వారా సమాజం, రాష్ట్రం బాగుంటుందని నమ్మి



రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత కోసం ఇంత చేస్తున్న ముఖ్యమంత్రి ని, ప్రభుత్వాన్ని అభినందించకపోయినా ఫర్వాలేదు గానీ, పనీపాట లేని పది మంది పోగై ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. మహిళలకు అన్నివిధాలా అండగా ఉన్న ఈ ప్రభుత్వాన్ని విమర్శించడం అంటే మనల్ని మనం అవమానించుకోవడమే అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలు 4 అమలు చేశామన్నారు. మహిళ పేరుతోనే ఇళ్ళు రాబోతున్నాయని గత ప్రభుత్వంలో మాదిరిగా ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన పనిలేదని, ఎవరి సిఫార్సులు అవసరం లేదన్నారు. భారతదేశంలో మహిళలు ముఖ్యమంత్రులుగా పనిచేస్తున్న రాష్ట్రాల్లో కూడా మహిళలకు ఇన్ని సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, మహిళలంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి జేజేలు పలుకుతున్నారన్నారు. జిల్లా మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలుపవచ్చని, మణుగూరు ప్రజా భవన్ కార్యాలయంలో అందుబాటులో ఉంటామన్నారు. తనను కలవడానికి ఎటువంటి పైరవీలు అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, యువజన కాంగ్రెస్ నాయకులు కొరసా ఆనంద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,అర్జున్, తాసిల్దార్ సూర్యనారాయణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, మాజీ సర్పంచులు, సెక్రటరీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాలుగు దుకాణాల్లో దొంగతనాలు



**– క్లూజ్‌టీమ్‌తో తనిఖీలు**

అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 14వ తేదీ రాత్రి అశ్వారావుపేట పట్టణంలో నాలుగు ప్రాంతాల్లో చోరీ జరిగింది. స్థానిక జంగారెడ్డిగూడెం రోడ్డులోని రిలయన్స్ స్మార్ట్ పక్కన దుర్గ సూపర్‌మార్కెట్, విక్టరీ సూపర్ మార్కెట్, భాస్కర్ సాయి కిరాణా ఇలా మూడు దుకాణాలతో పాటు ఒక కూరగాయల షాప్‌లో గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారు. బీరువాలను బద్దలు కొట్టి చోరీకి పాల్పడ్డారు. దీంతో శుక్రవారం ఉదయం షాప్ తీసే సమయానికి చోరీ జరిగిన సంఘటనను గుర్తించి దుకాణదారులు పోలీసులకు సమాచారం అందించారు. క్లూజ్‌టీమ్ దొంగతనం జరిగిన దుకాణాలను పరిశీలించి నమూనాలు సేకరించారు.

## కమ్మ సామాజిక వర్గం ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – అశ్వారావుపేట కమ్మ సామాజిక వర్గం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ కోసం కృషి చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్య సభ సభ్యురాలు రేణుక చౌదరిలకు అశ్వారావుపేట కమ్మ సంఘం తరపున కృతజ్ఞత తెలిపారు. ఎన్నో సంవత్సరాలు కమ్మ సామాజిక వర్గం లో ఉన్న పేద మధ్యతరగతి కుటుంబాలు విద్య, వైద్యానికి నోచుకోకుండా ఇబ్బందిపాడుతున్నారన్న సంగతిని గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఎలాంటి రిజర్వేషన్ లేని కమ్మవారికి ఇప్పుడైనా మేలు జరుగుతుందని స్థానిక ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పేద, మధ్య తరగతి కమ్మవారిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రితో మాట్లాడి నేడు కమ్మ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన వారికి అశ్వారావుపేట కమ్మ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగాళ్ళపు చెన్నకేశవరావు, జేష్ఠ సత్యనారాయణ చౌదరి, సుంకవల్లి వీరభద్రరావు, కాసాని వెంకటేశ్వరావు, కమ్మ సంఘం అధ్యక్షులు సంకురాత్రి సతీష్, తలసీల ప్రసాద్, అల్లూరి బుజ్జి, ఆంద్రు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరించండి

**–అడిషనల్ జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన మున్సిపల్ కౌన్సిలర్లు**



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్ )– కొత్తగూడెం పట్టణ ప్రజా సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కౌన్సిలర్ల బృందం డి ఆర్ డి ఎ పి డి, స్థానిక సంస్థల అడిషనల్ జిల్లా కలెక్టర్ విజయ చందన ని కలిసి వినతి పత్రం అందజేసారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ వై. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కొత్తగూడెం పట్నంలో రానున్న వేసవికాలంలో మంచి నీదిఎద్దడి లేకుండా ప్రతిరోజు మంచి నీళ్లు అందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతి వార్డుకు మంచినీటి సమస్య పరిష్కారానికి కేటాయించిన రూ 2 లక్షల నిధులతో పనులు పూర్తి చేపించాలని విన్నవించారు. పెండింగ్ లో ఉన్న 76 జీవో పట్టాలు సుమారు కొత్తగూడెం మున్సిపాలిటీ 2000 పైచిలుకు ఉన్నాయని వాటిని స త్వరం పరిష్కరించి క్రమబద్ధీకరణ పట్టాలు మంజూరు చేయాలని కోరారు.ప్రజాపాలన దరఖాస్తులలో జరిగిన పొర పాట్లను సవరించి అర్హులైన పేదలందరికీ 200 యూనిట్ల కరెంటు, రూ 500 కే గ్యాస్ సిలిండర్ అందే విధంగా చూడాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లాటరీ ద్వారా వచ్చిన వారికి తక్షణ డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలన్నారు.కొత్తగూడెం పట్టణంలో వివిధ బస్తీలలో ,వార్డులలో కోతులు కుక్కలు బెడద తీవ్రంగా ఉందని ప్రజల్ని గాయాల పాలు చేస్తూ కరుస్తున్నాయని తక్షణం బోన్లు తెప్పించి కోతులను కుక్కలను పట్టించి దూరంగా విడిచిపెట్టి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ ను కలిసిన వారిలో 23వ వార్డు కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, 1ఒకటో వార్డు కౌన్సిలర్ బోయిన విజయ్ కుమార్, 18 వ వార్డు కౌన్సిలర్ పి. సత్యనారాయణ చారి తదితరులు ఉన్నారు.

# కల్వర్టు నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపిపి



అశ్వారావుపేట రూరల్, సూర్య (మేజర్‌న్యూస్) – మండలంలోని నారంవారిగుడెం కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న కల్వర్టు పనులను ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి శుక్రవారం పరిశీలించారు. మండల ప్రజా పరిషత్ నిదుల నుండి మొత్తం 3 కల్వర్టులకు గాను రూ.4 లక్షల రూపాయలను ఎంపిపి మంజూరి చేయించారు. అట్టి కల్వర్టు నిర్మాణ పనులు జరుగుతుండగా పనులు పరిశీలించి ఆయన మాట్లాడుతూ ఈ కల్వర్టు నిర్మాణ పనులను కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తూ పనులకు అడ్డు తగలడం జరిగిందని, అట్టి పనులను మరల మన నియోజక వర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణతో తెలపగా ఆయన వెంటనే స్పందించి అభివృద్ధికి అడ్డు తగిలితే ఎవరినైనా సహించేది లేదని తక్షణమే పనులను ప్రారంభించామని తెలియజేశారని ఎంపిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ నాయకులు వగ్గెల పూజ, మండల నాయకులు తాడేపల్లి.రవి, రఘురాం, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మల్కారం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ కు అంతరాయం

**–ఏ డి పి వెంకటేశ్వర్లు..**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని మల్కారం గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు నిలిపివేయనున్నట్లు అశ్వరావుపేట ఏడి పి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ వైరుల మరమ్మతుల దృశ్య విద్యుత్ సరఫరాకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. ఈ క్రమంలోనే విద్యుత్ వినియోగదారులు, రైతులు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## ఘనంగా 'వరల్డ్ కన్స్యూమర్ డే'

**–జిల్లా చైర్మెన్ గా పుడారి శ్యామ్ కుమార్ ఎన్నిక**



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని చాతకొండలో సాయి రామ్ ఫంక్షన్‌హాల్‌లో 62వ 'వరల్డ్ కన్స్యూమర్ డే'ని శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిధులుగా రాష్ట్ర కన్స్యూమర్ రైట్స్ వ్యవస్థాపకులు సాయి రమేష్, రాష్ట్ర చైర్మెన్ నాగుబండి రమేష్, కన్స్యూమర్ రైట్స్ కమిషన్ మెంబర్ మల్లెల ఉషారాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మెన్‌గా పుడారి శ్యామ్ కుమార్ ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా వినియోగదారుల హక్కుల సంరక్షణ విస్తృతంగా ప్రచారం చెయ్యాలని సూచించారు. వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువుపై వ్యాపారుల దగ్గర నుండి బిల్లులు తీసుకునే విధంగా ప్రజలను చైతన్య పరచాలన్నారు. వినియోగదారులు నాణ్యమైన వస్తువులు పొందలేకపోతే కన్స్యూమర్ కోర్టును ఆశ్రయించవచ్చునని వాటి ద్వారా న్యాయం పొందే అవకాశల పై ప్రజలలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా చైర్మెన్ గా ఎన్నుకోబడిన పుడారి శ్యామ్ కుమార్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులు నాగుబండి రమేశ్ కి కృతజ్ఞలతు తెలియజేసారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన తనను నేరుగా సంప్రదించవచ్చునని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ వసంతి, కమిటి మెంబర్స్ నాజియా, లింగేశ్, చంద్రకళ, రూత్ , గాజుల రాజు, ఇమాం తదితరులు పాల్గొన్నారు.

# సీడీసీ మాజీ చైర్మన్‌కు తృటిలో తప్పిన ప్రమాదం.....!

## -కారును ఢీకొట్టిన టిప్పర్....



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

చెరుకు అభివృద్ధి మండలి (సీడీసీ) మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్ కు శుక్రవారం తృటిలో ప్రమాదం తప్పింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా,నేలకొండపల్లి మండలం లోని మంగ్రాజుపల్లి గ్రామం కు చెందిన లీలాప్రసాద్ శుక్రవారం తన కారు లో నేలకొండపల్లి కి వస్తున్నారు. మండల కేంద్రం కు రాగానే మూలమలుపు వద్ద ఒక్కసారిగా టిప్పర్ వచ్చి కారు ను ఢీకొట్టింది. రెప్పపాటు లో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదంలో కారు బాగా దెబ్బతిన్నది. టిప్పర్ డ్రైవర్,స్థానికులు వాదన కు దిగటంతో పెద్ద సంఖ్యలో అక్కడికి ప్రజలు చేరారు. దీంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న స్థానిక. పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాద పంచాయతీ పోలీస్ స్టేషన్ కు చేరింది.

# శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం పట్టణంలోని మామిళ్ళ గూడెం శ్రీ చైతన్య పాఠశాల యందు నిర్వహించిన ఫైనల్ లెవెల్ ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్ష ఫలితాలు వెల్లడించడం జరిగింది. ఈ ఫలితాలలో మామిళ్ళ గూడెం బ్రాంచ్ కి చెందిన 233 మంది పిల్లలు ఎంపికయ్యారు. ఇందులో 8 వ తరగతి విద్యార్థి శృతి రెండవ బహుమతి(స్మార్ట్ వాచ్), మరియు 5వ తరగతి విద్యార్థి తనుశ్రీ మూడవ బహుమతి( స్మార్ట్ వాచ్) ,7 వ తరగతి విద్యార్థి సహస్ర ఐదవ బహుమతి(గిఫ్ట్ బాక్స్) గెలుచుకోవడం జరిగింది. దీన్లో ఎం టీ ఎస్ ఓ కు 71, ఎస్ టీ ఎస్ ఓ కు 18, ఏ టీ ఎస్ ఓ కు 2, జి టీ ఎస్ ఓ కు 26, ఈ టీ ఎస్ ఓ కు 14, ఎం ఈ టీ ఎస్ ఓ కు 62, ఈ వీ ఎస్ ఓ కు 30 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, అక్కడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు, ఏజిఎం చేతన్, ప్రధానోపాధ్యాయురాలు నీరజ, అకాడమిక్ డీన్ రామ్, ప్రైమరీ ఇన్చార్జి సుకన్య, పి పి టీ ఇంచార్జి గీత మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు అధ్యక్షతన సమావేశం




ఖమ్మం సూర్య మేజర్ న్యూస్

ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు శ్రీ దొండపాటి వెంకటేశ్వర అధ్యక్షతన శుక్రవారం 124వ మహాజనసభ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం టీఎస్ ప్రసాద్ సమావేశ మందిరం లో జరిగినది. ఈ మహాజనసభ నందు గత మహాజనసభ తీర్మానాలను ధ్రువీకరించి గత అర్ధ సంవత్సరపు నివేదికను ఆమోదించారు. ఆర్థిక సంవత్సరము 2024 25నకు అంచనా బడ్జెట్ ఆమోదించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని సంఘములకు అందిస్తున్న సేవలకు అనుగుణంగా బ్యాంక్ బైలాను సవరించి ఆమోదించినారు. ఈ మహాజనసభ లో ప్రవేశపెట్టినటువంటి విషయములను, తీర్మానంలను మహాజన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సీఈఓ అబిద్ ఉర్ రెహమాన్, పాలకవర్గ సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులు, సహకారేతర అనుబంధ సంఘ అధ్యక్షులు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాన్సీరామ్‌కు భారతరత్న ప్రకటించాలి

**- అణగారిన వర్గాల వారికి అధికారంలో భాగస్వామ్యం కల్పించడానికి జీవితకాలం శ్రమించిన బహుజన విప్లవ నాయకుడు మాన్యశ్రీ కాన్సిరామ్**

**- 3 నెలలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాన్సీరామ్ చేసిన ధర్నా వల్లనే ఓబీసీలకు రిజర్వేషన్లు**

**- తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :** కులవృత్తులకే పరిమితమై జీవిస్తున్న బడుగు బలహీన వర్గాల వారిని శాసనసభలో శాసనాలు చేయు స్థాయికి తీసుకువచ్చిన పోరాట యోధుడు, సైంటిస్ట్ మాన్యవర్ కాన్సిరామ్ కు 'భారతరత్న' ప్రకటించాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం కాన్సీరామ్ 90వ జయంతిని పురస్కరించుకుని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఒక ప్రకటనలో మాన్యవర్ కాన్సిరాంకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1934 మార్చి15న, పంజాబ్ రాష్ట్రం, రోపార్ జిల్లా, ఖవాస్పూర్ గ్రామంలో కాన్సిరాం జన్మించారన్నారు. ఆర్మీ ఫ్యామిలీలో జన్మించిన కాన్సీరామ్ పూణేలో డిఫెన్స్ ఎక్స్ ప్లోజివ్ డిపార్ట్మెంట్లో సైంటిస్టుగా పనిచేస్తున్న సందర్భంలో అదే డిపార్ట్మెంట్లో కిందిస్థాయి ఉద్యోగి అంబేద్కర్ మరణించాడని రోదిస్తూ అంబేద్కర్ రాసిన 'కుల నిర్మూలన సిద్ధాంత' రచనలను కాన్సీరామ్ కు అందజేశారు. అంబేద్కర్ రచనలను చదివిన కాన్సీరామ్ తన ఉద్యోగానికి రిజైన్ చేసి 1984లో 'బహుజన్ సమాజ్ పార్టీ'నీ స్థాపించి తన అనుచరులతో కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు దేశంలో 40 రోజుల పాటు మూడు వేల కిలోమీటర్ల సైకిల్ యాత్రను నిర్వహించారు. 1990లో బాబాసాహెబ్ అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చేవరకు కృషి చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రచనలను ప్రపంచానికి అందించిన ఘనత కాన్సీరామ్ ది. 3 నెలలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాన్సిరామ్ ధర్నా నిర్వహించి మండల కమిషన్ సిఫార్సును అమలు చేయించడం ద్వారానే ఓబీసీలకు రిజర్వేషన్లు అమల్లోకొచ్చాయి. దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఓట్లు-మావి, సీట్లు-మీవా ఇకపై చెల్లదు అంటూ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహిళను 4 సార్లు ముఖ్యమంత్రి కావడానికి కాన్సిరామ్ చేసిన పోరాటం, కృషి పట్టుదలే. ఇలాగే భారతదేశంలో కులం పేరుతో అణగదొక్కబడిన 85శాతం మెజార్టీ బహుజనులను రాజ్యాధికారం వైపు తీసుకురావడానికి మాన్యశ్రీ కాన్సిరామ్ చేసిన కృషి ఎంతో అభినందనీయమన్నారు. అణగారిన కులాల వారికి జనాభా దామాషా ప్రకారం అధికారంలో భాగస్వామ్యం కల్పించడానికి జీవితకాలం శ్రమించిన బహుజన విప్లవ నాయకుడు మాన్యశ్రీ కాన్సిరామ్. అందుకే ఆయనకు వెంటనే భారతరత్న ప్రకటించాలన్నారు. భారతదేశపు అత్యంత ప్రసిద్ధి చెందిన మహా మేధావి, రాజనీతజ్ఞుడు మాన్యవర్ కాన్సిరాం సార్ 90వ జయంతి శుభాకాంక్షలను తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ తరపున తెలియజేశారు.

# ఎస్సై షాకీర్ సేవలు అభినందనీయం



**కల్లూరు సూర్య న్యూస్ మార్చి (15) :** మండల పరిధిలోని మర్లపాడుగ్రామానికి చెందిన పసుపులేటి అనంతకుమార్ రోడ్డుపై దొరికిన మొబైల్ ను మానవతా దృక్పథంతో మొబైల్ పోగొట్టుకున్న బాధితుడికి ఎస్ఐ సమక్షంలో శుక్రవారం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈ మండల పరిధిలోని గురువారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై కల్లూరు వస్తుండగా పాయింట్ జేబులో పెట్టుకున్న మొబైల్ పోయింది. దాని విలువ రూ,42,000 రూపాయలు మొబైల్ కబుర్లు రూ,1300 రూపాయలు నగదు ఉన్నాయి. ఈ విషయాన్ని బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించగా అదే సమయంలో పట్టణానికి. చెందిన రిటైర్డ్ ఉద్యోగి లక్కి నేని రమేష్ కల్లూరు వస్తుండగా స్థానిక డిఎన్ పి కళ్యాణ మండపం దగ్గర మొబైల్ దొరికిందని ఈ విషయాన్ని ఎస్సై షాకీర్ కు రమేష్ సమాచారం అందించారు. ఎస్సై బాధితుడికి చారవాని ద్వారా స్టేషన్ పిలిపించి , లక్కినేని రమేష్ ద్వారా , పసుపులేటి అనంత్ కుమార్ కి మొబైల్, దానితో పాటు నగదు అందజేశారు. బాధితులు లక్కి నేని రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ , పోగొట్టుకున్న సొమ్ము ఎవరికైనా దొరికితే తిరిగి మా ద్వారా గాని, మా సమక్షంలో గాని, వారికి అందజేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇట్టి విషయం పై ఎస్సై సేవలు అభినందనీయం అని మండల ప్రజలు అంటున్నారు.

# ఇటీవల మరణించిన నిరు పేద పద్మశాలి కుటుంబాలకు రూ 18,000లు ఆర్థిక సహాయం

**-అందజేసిన కమర్తపు మురళి ( తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు )**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

1. మోత్కూరు రఘుపతి వయస్సు (80) గోళ్ళపాడు గ్రామం .
2. బింగి శ్రీనివాసరావు వయస్సు (40) పంపింగ్ వెల్ రోడ్ 33 డివిజన్.
3. బొడ్డు సత్యనారాయణ వయస్సు (75) దానవాయిగూడెం కాలనీ

కుటుంబాలకు ఆర్థిక సహాయం ఒక్కొక్క కుటుంబానికి రూ .6000 లు చొప్పున రూ.18,000 అందించిన ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం.

ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన వారు ఖమ్మం నియోజకవర్గ కమిటీ , జిల్లా ఉద్యోగ విభాగం , జిల్లా విశ్రాంత ఉద్యోగ విభాగం వారు . తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము పద్మశాలి కుల బాంధవులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు ,



ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్ధన్ , బండారు శ్రీనివాసరావు, విశ్రాంత ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు దుస్స సత్యనారాయణ , పిల్లలమర్రి కొండల రావు, ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు రచ్చ శ్రీనివాసరావు, మోర్రం మధు, యూత్ విభాగ అధ్యక్ష కార్యదర్శులు పులిపాటి సంపత్ కుమార్, చందా వీరభద్రం, గుడ్ల వీరభద్రం, గుడ్ల శ్రీనివాస్, కమర్తపు శ్రీధర్, పెంటి వెంకటేశ్వర్లు, పంతంగి అశోక్, జి.వి ఆర్ , సురేష్ బాబు , M.భాస్కర్ , మోత్కురి రామక్రిష్ణ , గుర్రం కవి పాల్గొన్నారు.

# మాన్య శ్రీ కాన్సిరాం 90వ జయంతి వేడుక

### కాన్సిరాం ఆశయాలను సాధిస్తాం ఎంఎస్పి,బిఎస్ఐ, ఎంఆర్పిఎస్ నాయకులు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మహాజన సోషలిస్టు పార్టీ,బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్సిరాం 90వ జయంతి కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ నాయకుడు మాదాసి వెంకన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బి ఎస్ ఐ జిల్లా అధ్యక్షుడు పెదపాక వెంకట్,ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు పగిడి కత్తుల ఈదయ్య మాదిగ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాన్యశ్రీ కాన్సిరాం 1934 మార్చి 15వ తారీఖున పంజాబ్ రాష్ట్రంలోని చమర్ కులమునందు జన్మించినారని వెల్లడించారు.ఉన్నతమైన చదువులు చదువుకొని మహారాష్ట్రలోని సైంటిస్ట్ విభాగంలో ఒక శాస్త్రవేత్తగా పని చేస్తున్న కాలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన పురస్కరించుకొని ప్రభుత్వము సెలవు దినము ప్రకటించకపోతే అందుకు నిరసనగా తన తోటి ఉద్యోగస్తులను కూడా తీసుకొని ప్రభుత్వము పై నిరసన తెలియజేసినారని అన్నారు.ఆ విధముగా మొదలైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ఆశయాలు సాధించటం అంటే రాజ్యాధికారాన్ని సాధించాలని ఆకాంక్ష మొదలై 1978లో బామ్సెఫ్ స్థాపించి మరలా అనంతరం దళిత సోషిత సమాజ్ సంఘర్ష సమితి 1980లో స్థాపించినారని వెల్లడించారు.1984 ఏప్రిల్ 14 తారీఖున బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించి దేశంలో అత్యంత పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో రాజ్యాధికారాన్ని తీసుకువచ్చినారని తెలిపినారు.మాన్యవర్ కాన్సిరాం అణగారిన కులాలు(వర్గాలు) రాజ్యాధికారాన్ని సాధించాలంటే కులాన్ని ఎప్పుడూ విస్మరించి కూడదని,అట్లనే కులము వలన రాజ్యాధికారానికి సాధించడానికి గాని, సాధించిన రాజ్యాధికారమునకు ఏమైనా నష్టము వాటిలుతున్నప్పుడు కుల నిర్మూలన పోరాటాలు నిర్వహించాలని సూచించినారని తెలిపినారు.ఈ కార్యక్రమంలో గుడిపాటి ముక్కంటి మాజీ ఎంపిటిసి,పి, నాగేశ్వరావు(సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు) పెద్దపాక వెంకటేశ్వర్లు (బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు)పి,సత్యం (మాదిగ కుల పెద్ద) పి,నాగరాజు,బొజ్జ,భార్గవ్,పి,కిరణ్,పి, రాణా ప్రతాప్,వి,మహేష్,మాదిగ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాన్యశ్రీ కాన్సిరాం 90వ జయంతి శుభాకాంక్షలు

### ఈనెల 15 నుండి ఏప్రిల్ 14 వరకు మహనీయుల జయంతి లను జయప్రదం చేయండి

### తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ల సత్యనారాయణ పిలుపు



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** మార్చి 15 ఖమ్మం నగరం బహుజనులలో రాజకీయ అకంక్ష కలిగించిన బహుజన్ నాయక్ మాన్య వార్ కాన్షిరాం 90వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. బీఎస్పీ పార్టీ వ్యవస్థాపకులు మాన్య వార్ కాన్షిరాం జయంతి ని పూరష్కరించుకొని మహనీయుల జయంతి కరపత్రలను ఖమ్మం సంక్షేమ వసతి గృహ విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యనారాయణ మహనీయుల జయంతులను ఈ నెల 15నుండి ఏప్రిల్ 14 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకోవాలని బహుజనుల కి చూచించారు అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా మండల గ్రామా లలోనూ పెద్ద ఎత్తున నిర్వహించిలని తెలిపారు.రాష్ట్ర మంతటా పర్యటించి అన్ని జిల్లా మండల కేంద్ర లలో కరపత్రలను ఆవిష్కరించి రాబోయే రోజులలో ఫూలే అంబేద్కర్ ల జయంతులను గడప గడపకు తీసుకోని పోవాలని వారు తెలిపినారు విద్యార్థులు ఉద్యోగులు నీరంతరం ఫూలే అంబేద్కర్ కాన్షిరాం ల చరిత్రను ప్రచారంలో వుంచాలని అప్పుడే నూటికి తొంబై శాంతం జనాభా ఉన్న వారికీ నాయ్యం జరుగుతుంది అని దామళ్ళ తెలిపినారు ఈ కార్యక్రమం లో విద్యార్థులు పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించారు.

# పనిభారం తగ్గించాలి వేధింపులు ఆపాలి

**ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్ల ను పునరుద్దరించాలి**

**విలేఖరుల సమావేశంలో ఎంప్లాయీస్ యూనియన్ నేత బాబు**

**నేటి నుంచి ఖమ్మం లో ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర మహాసభలు**

**హాజరుకానున్న ఉపముఖ్యమంత్రి భట్టి, సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఆర్టీసీ కార్మికులపై విపరీతమైన పనిభారం పడుతుందని విధుల నిర్వహణ కత్తిమీద సాములా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు పనిభారాన్ని తగ్గించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. బాబు తెలిపారు. యాజమాన్యం వేధింపులు కూడా కార్మికులపై పెరిగాయని ఆయన ఆరోపించారు. శుక్రవారం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాబు మాట్లాడుతూ ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్ల ఉనికి ప్రశ్నార్థకంగా మారిందన్నారు.. నిరంకుశంగా నియంతలా వ్యవహరించిన కేసిఆర్ ప్రభుత్వం ట్రేడయూనియన్లను రద్దుచేసిందని కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్లను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. 100 రోజుల్లో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిన ఆర్టీసి కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ మాత్రం పూర్తికాలేదన్నారు. 2023లోనే విలీన ప్రక్రియ ప్రారంభించిన అపాయింట్మెంట్ డేట్ ను ప్రకటించలేదని, ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించబడటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ తక్షణం అపాయింట్మెంట్ డేట్ ప్రకటించాలని కోరారు. 2017 వేతన సవరణను ట్రేడ్ యూనియన్ లేకుండా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించినబాబు 21 శాతం ఫిట్మెంట్ ప్రకటిచడం వలన ఆర్టీసీ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఆర్టీసీ కారిక్మకులకు 21 శాతం పెరిగిన తరువాత వేలకు వేలు పెరిగాయని ప్రచారం జరుగుతుందని కాని స్వల్పంగానే వేతనాలు పెరిగాయని హెచ్.ఆర్.ఎ. తగ్గితే మళ్ళీ తగ్గుతాయన్నారు. 9 డి.ఎల బకాయిలున్నాయని వాటిని వెంటనే చెల్లించాలని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియనోపోరాడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భారతీయ న్యాయ సహిత చట్టంతో డ్రైవర్లు పనిచేయలేని పరిస్థితి ఉందని ఆ చట్టాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలన్నారు.

మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీస్ ప్రయాణీకులు పెరిగారని అందుకు తగ్గట్లు సిబ్బందిని, బస్సుల సంఖ్యను పెంచాలని ఆయన కోరారు.

**నేటి నుంచి రాష్ట్ర మహాసభలు:**

ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ 3వ రాష్ట్రమహాసభలు ఖమ్మంలో ఈనెల 16,17 తేదీలలో ఖమ్మంలోని టి.ఎన్.జి.ఓస్ ఫంక్షన్ హాల్లో జరుగనున్నాయని బాబు తెలిపారు. ఈ మహాసభలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డిపోలకు, రీజియన్లకు ప్రాతినిధ్యం వహిస్తూ 250 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని ఈమహాసభలలో ఆర్టీసీ కార్మికుల సమస్యను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు బాబు తెలిపారు. మీడియా సమావేశంలో ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు వెంకటగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. వెంకన్న, రాష్ట్ర నాయకులు తిమ్మినేని రామారావు, పాటి అప్పారావు, ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్, ఎ.ఐ.టి.యు.సి. జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, యూనియన్ నాయకులు బుచ్చిబాబు, బి.వి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న లో డి హెచ్ యం 206 హైబ్రిడ్ చిరు సంచుల క్షేత్ర ప్రదర్శన



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని కేశవాపురం గ్రామంలో పీ జే టి ఎస్ ఏ యు మొక్కజొన్న పరిశోధన కేంద్రం తయారు చేసిన డి హెచ్ యం 206 చిరు సంచుల క్షేత్ర ప్రదర్శనని శుక్రవారం నిర్వహించడం జరిగినదని కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నగేష్ డి హెచ్ యం 206 మొక్కజొన్న యొక్క ప్రత్యేకత మరియు తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ భద్రు డి హెచ్ యం 206 రకం గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ మల్లయ్య మాట్లాడుతూ, మొక్కజొన్నలో ఎరువుల యాజమాన్యం అధిక దిగుబడులకు తీసుకోవలసిన జాగ్రత్తలు వారికి వివరించారు ,ఈ కార్యక్రమంలో ఏడిఏ ఎస్. విజయ్ చంద్ర మాట్లాడుతూ, డివిజన్లో మొక్కజొన్న విస్తీర్ణము సాగు చేసే విధానాన్ని గురించి వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి మొక్కజొన్న విస్తీర్ణం దాని యొక్క ఉపయోగాలు పంట మార్పిడి మొదలు అంశాలను గురించి తెలియజేశారు, డి హెచ్ యం 206 మొక్కజొన్న రకాన్ని సాగుచేసిన రైతు మల్లేపల్లి అప్పారావు మాట్లాడుతూ, మొక్కజొన్న సాగు పద్ధతులు తను ఆచరించిన విధానాలను గురించి రైతులకు పూర్తిస్థాయిలో వివరించారు కార్యక్రమంలో కే వీ కే వైరా కోఆర్డినేటర్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ , డి హెచ్ యం 206 మొక్కజొన్న రకం యొక్క గుణగణాలను సాగు పద్ధతులకు వివరించారు. దీంతో పాటుగా కె వి కె శాస్త్రవేత్త ఫణి మాట్లాడుతూ, అప్పారావు కెవికెలో చిరు సంచులను తీసుకెళ్లి సాగు చేయడం వల్ల ఈ ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించడానికి వచ్చిన రైతులకు శాస్త్రవేత్తలకు అందరికీ డి హెచ్ యం 206 యొక్క మొక్కజొన్న పంట సాగు పద్ధతులను వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రవీందర్, రవితేజ,వంశీకృష్ణ,సాయిరాం, ప్రియాంక,సీ. హెచ్.సౌమ్య, కిరణ్మయి,బి.సౌమ్య రైతులు పాల్గొన్నారు.



# వరిని పరిశీలించిన వ్యవసాయ అధికారులు :

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



మండలంలోని గోపాలరావుపేట గ్రామంలో బెల్లం మురళీకృష్ణ, బెల్లం జగదీష్ అనే రైతుల యొక్క సల్ఫైడ్ దుష్ప్రభావం అయిన వరి పొలాన్ని శుక్రవారం కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర ,మండల వ్యవసాయ అధికారిణి వాణి, కెవికె శాస్త్రవేత్తలు రవి కుమార్ , ఫణిశ్రీలతో కలిసి పరిశీలించడం జరిగింది. చౌడు , మురుగు నీరు ,నిల్వ ఉండడం వలన సల్ఫైడ్ దుష్ప్రభావం జరుగుతుందని దీని నివారణకు నీటిని తీసి ఆరబెట్టాలని , జిప్సం ను వాడాలని, పచ్చిరొట్ట (జీలుగులు) ఎరువులను వాడాలని వారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ రవీందర్ ,రైతులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు

**-జల బిందెలతో ప్రదర్శన**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయం లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో కంఠమహేశ్వరస్వామి సురమాంబాదేవి ల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.భక్తులు అంత్యంత భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పలువురు భక్తులు ప్రత్యేక మాలాధారణ కూడ స్వీకరించారు.ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,పాడి పంటలు పండాలని,ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.భక్తులు పెద్ద సంఖ్యలో జల బిందెలతో భారీ ప్రదర్శన నిర్వహించారు.అనంతరం దేవాలయంలో విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు,వివిధ గ్రామాల కు చెందిన భక్తులు పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

# చెన్నూరులో సిలువ మార్గ ప్రదర్శన

**కల్లూరు సూర్య న్యూస్**





**మార్చి (15) :** మండలపరిధి చెన్నూరు గ్రామం లో ఆర్.సి.యం చర్చి ఆధ్వర్యంలో శుక్రవారం సిలువు మార్గ ప్రదర్శన పుర వీధులలో జరిగింది. ఏసుప్రభు మరణ సమయంలో 14 సార్లు పడిన పాటులను వారు స్మరించుకుంటూ, బైబిల్ వాక్యాలను చదువుకుంటూ, గీతాలను పాడుతూ, ఆయా పుర వీధులలో ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు జరిగాయి. మత గురువులు జోజి బాబు మాట్లాడుతూ, పాపుల రక్షణార్థమై కల్వరి కొండలో క్రీస్తు ప్రభువు రక్తాన్ని చిందించి, మరణించాడని, ఆయనని ఆదర్శంగా తీసుకుంటూ, జీవిస్తూ ఉండాలని, క్రైస్తవులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపదేశకులు, వేము రాంబాబు, గ్రామ సంఘ పెద్దలు, సంఘస్తులు ,యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో న్యూ లిటిల్ ఫ్లవర్స్‌కు ప్రత్యేక స్థానం

**- పదవ తరగతిలో వరుసగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాం**

**-విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**

**-న్యూ లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల కరస్పాండెంట్ పోతినేని భూమేశ్వరరావు**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**



విద్యారంగపరంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే వైరాలోని న్యూ లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలకు ప్రత్యేక స్థానం ఉందని ఆ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు అన్నారు. వైరా లోని యూనిటీ ఫ్లవర్ పాఠశాలలో పదవ తరగతి స్టేట్ సీబీఎస్ఈ విద్యార్థులకు వీడ్కోలు సభను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కరెస్పాండెంట్ పోతినేని భువనేశ్వర్ రావు మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన నాటి నుండి పదవ తరగతి ఫలితాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఉత్తమ ఫలితాలను తమ విద్యార్థులు సాధిస్తున్నారని అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్య బోధనలో పాటు పోటీ పరీక్షలకు చెప్పారు. మా బావ విద్యార్థులకు పాఠశాలలో గడిపిన రోజులు మాత్రమే మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని వివరించారు. విద్యార్థులు బాహ్య ప్రపంచంలో సవాళ్లను ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉండాలని పోటీ పరీక్షల్లో ఒత్తిడి అధిగమించాలని సూచించారు. తమ పాఠశాల విద్యార్థులు ప్రతి ఏడాది పదవ తరగతి పరీక్షల్లో పోటీ పరీక్షలలో సత్తా చాటుతూ న్యూ లిటిల్ ఫ్లవర్స్ ఖ్యాతిని నలుదిక్కుల చాటి చెబుతున్నారని కొనియాడారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను నిర్వహించి తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా మానసిక ప్రశాంతతతో స్వేచ్ఛా యుత వాతావరణం లో పరీక్షలు రాయాలని కోరారు. విద్యార్థులు ఒత్తిడికి అధికమించినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించడం సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ మురళీకృష్ణ కుర్ర సుమన్ లగడపాటి ప్రభాకర్ రావు ప్రిన్సిపాల్ షాజీ సోనీ నరసింహారావు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్..**



కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి. 17-3-2024న ఉదయం 9:00 గంటలకు ఇల్లందు టౌన్, బొజ్జాయిగూడెం సమ్మక్క సారక్క గద్దెల వద్ద గల ఎస్ఎస్ ఫంక్షన్ హాల్లో శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ పరిధి పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నారు,ఈ సమావేశానికి మన పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ,టీపీసీసీ జనరల్ సెక్రెటరీశ్రీ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు పి దుర్గాప్రసాద్ పాల్గొంటున్నారు,

అలాగే ఇట్టి సమావేశానికి వచ్చిన నాయకులందరికీ మధ్యాహ్నం భోజన కార్యక్రమం కలదు కావున మండల కాంగ్రెస్ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు, తాజా మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, సొసైటీ డైరెక్టర్లు, వార్డ్ మెంబర్స్, బూత్ కమిటీ అధ్యక్షులు, మండల యువజన కాంగ్రెస్ నాయ కులు, మహిళా నాయకురాలు తప్పకుండా ఈ సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాన్ని సాధించాలి..

**-క్రమశిక్షణకు మారుపేరు.. జడ్.పి.హెచ్.ఎస్ పంద్రేగుపల్లి**

**- ఘనంగా పదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ వేడుకలు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**






విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని యన్.వి.కె ప్రసాద్, అన్నారు . పంద్రెగుపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, క్రమశిక్షణకు మారుపేరు జడ్పిహెచ్ఎస్ పంద్రేగుపల్లి ఉన్నత పాఠశాల అని ఎస్ వి.కే ప్రసాద్ అన్నారు. ఇక్కడి పిల్లల క్రమశిక్షణను చూస్తే ముచ్చటేస్తుందన్నారు. కార్పొరేట్ కు దీటుగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , సిబ్బంది కమిట్మెంట్ తో పనిచేస్తున్నారని ప్రశంసించారు. తల్లిదండ్రులు విద్యార్థులను నిత్యం పాఠశాలకు పంపే విధంగా చూడాలన్నారు. పాఠశాలకు ప్రతిరోజు వస్తే చదవు అదే వస్తుందన్నారు. పాశ్చత్య ధోరణలకు అలవాటు పడవద్దన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పుకొచ్చారు. పదో తరగతి విద్యార్థులను చివరి పరీక్ష వరకూ పాఠశాలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన తర్వాత ఏఏ కోర్సులు తీసుకోవాలో కెరీర్ గైడెన్స్ ఇస్తామన్నారు. ఉపాధ్యాయులు సూచనలు అందిస్తారని వాటి ప్రకారం ముందుకు సాగాలన్నారు. ఇంజినీరింగ్, డాక్టర్ కోర్సులే కాదు భవిష్యత్ ఉన్న కోర్సులు చాలా ఉన్నాయన్నారు. ఆరు, ఏడో తరగతి విద్యార్థులకు ఎండకాలంలో బేసిక్స్ నేర్పేందుకు బ్రిడ్జి కోర్సు పెట్టే ప్రణాళిక రచిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే 15 రోజుల ముందే 9 వ తరగతి విద్యార్థులకు పదో తరగతి ప్రారంభిస్తామన్నారు. దీనికి తల్లిదండ్రుల సహకరించాలన్నారు. 6,7,8 తరగతుల వారికి సాయంత్రం పూట చదవడం, రాయడం నేర్పిస్తామన్నారు. ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, రెండు జతల యూనిఫాం ఇస్తుందన్నారు. దాతలు సహకరించాలని కోరారు. వచ్చే విద్యా సంవతర్సం ఫేర్వెల్ వార్షికోత్సవం నిర్వహించాలనుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని సాధించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు శైలజ మాట్లాడుతూ.. పరీక్షల సమయంలో విద్యార్థులను సెల్ ఫోన్, టీవీలకు దూరంగా ఉంచాలనిసంపూర్ణ ఆహారం అందించాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉర్రూతలుగించాయి.ముఖ్య అతిధి యన్.వి.కె ప్రసాద్, ప్రధాన ఉపాధ్యాయులు శ్రీమతి శైలజ, ఉపాధ్యాయులు రమేష్, నరేందర్, నాగేశ్వర రావు, ప్రసాద రావు, అరుణ,మాధవి, భారతి తదితరులు పాల్గొన్నారు.